http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 2 నవంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## ఒక్కొక్కరుగా దూరమౌతున్న

# మంత్రులు



- ఉన్న 15 మంది మంత్రుల్లో సగం మంతి రేవంత్ పట్ల అంటీ ముట్టనట్లుగా ఉంటున్నారని ప్రచారం
- కొంత మంది ఆయనపై నేరుగా విమర్శలు చేస్తున్నారు
- మరికొంత మంది పరోక్షంగా రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు
- వీరిలో చాలా మంది మంత్రులు రేవంత్ రెడ్డికి సన్నిహితులే

హైదరాబాద్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి మంత్రుల మధ్య పొసగని పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఉన్న 15 మంది మంత్రుల్లో సగం మంతి రేవంత్ పట్ల అంటీ ముట్టనట్లుగా ఉంటున్నారని ప్రచారం జరుగుతోంది. కొంత మంది ఆయనపై నేరుగా విమర్శలు చేస్తున్నారు. మరికొంత మంది పరోక్షంగా రేవంత్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరిలో చాలా మంది మంత్రులు రేవంత్ రెడ్డికి సన్నిహితులే. మరి ఇప్పుడెందుకు దూరం అయ్యారు అంటే..అందరి దగ్గర నుంచి ఒకటే సమాధానం వినిపిస్తుంది. అదే కోటరీ. రేవంత్ రెడ్డి చుట్టూ ఎప్పుడూ ఉండే కొంత మంది వ్యక్తుల వల్ల.. ఆయనకు మంత్రులు దూరమైపోతున్నారని చెబుతున్నారు. ఈ విషయాన్ని రేవంత్ గుర్తించడం లేదని అంటున్నారు. కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు లతో పాటు తాజాగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ముఖ్యమంత్రిపై అసంతృప్తిగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. సినీ కార్మికుల అభినందన సభకు కోమటిరడ్డిని ఆహ్వానించలేదు. సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్న తనకు సమాచారం లేకుండా రేవంత్ సన్మానం చేయించుకోవడం ఏమిటని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కొండా సురేఖ తన ఓఎస్డీ సుమంత్ విషయంలో.. తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఆమె కుమార్తె నేరుగా సీఎంపై చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఓ టెండర్ విషయంలో జూపల్లి కృష్ణారావు పంచాయతీ పెట్టుకున్నారు. వీరంతా చెప్పే మాట ఒక్కటే.. నేరుగా రేవంత్ కాకపోయినా.. ఆయన చుట్టూ వారి వల్లే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని చెబుతున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి అయినా.. జూపల్లి కృష్ణారావు అయినా..కొండా సురేఖ అయినా అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. తమను అవమానిస్తున్నారని చెబుతోంది.. నేరుగా సీఎం రేవంత్ రెడ్డిపై కాదు. ఆయన చుట్టూ ఉన్న మనుషులపై. సీఎంగా ఉన్న వ్యక్తి చుట్టూ పనులు చేపట్టడానికి కొంత మంది ఉంటారు. వారు సీఎంవోను మించి ఎక్కువ పెత్తనం చెలాయిస్తే అసలు సమస్యలు ప్రారంభమవుతాయి. సీఎం రేవంత్ రెడ్డి చుట్టూ అలాంటి వారు కొందరు ఉన్నారని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా ఇద్దరి నేతల పేర్లు ఎక్కుగా ప్రచారంలోకి వస్తున్నాయి. వారిలో ఒకరు వేం నరేందర్ రెడ్డి, మరొకరు రొహిన్ కుమార్ రెడ్డి. నరేందర్ రెడ్డికి సీఎం సలహాదారుగా అధికారిక పదవి ఉంది. రోహిన్ రెడ్డికి అలాంటి పదవి ఏమీ లేదు. కానీ అన్ని విషయాల్లోనూ వీరు జోక్యం చేసుకుంటున్నారని.. బహిరంగంగానే ఆరోపణలు వస్తున్నాయి. కొండా సురేఖ కుమార్తె రొహిన్ రెడ్డి గురించి చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఆయనే సినీ పరిశ్రమ వ్యవహారాలను చూసుకుని కోమటిరెడ్డిని లైట్ తీసుకుంటున్నారని అంటున్నారు.సీఎం రేవంత్ రెడ్డి వివిధ మంత్రిత్వశాఖలు చేయాల్సిన పనులను.. తన సన్నిహితులకు.. అదీకూడా అధికారం లేని వారికి - మిగతా3లో



## నితీశ్ కుమార్ మా ముఖ్యమంత్రి అభ్యర్థి.. 160 సీట్లు గెలుస్తాం

- ఫలితాలు ఎన్డీయేకు అనుకూలంగా ఉంటాయన్న అమిత్ షా
- గత 20 ఏళ్లలో బీహార్‌లో పురోగతికి పునాది వేశామన్న కేంద్రమంత్రి
- నితీశ్ పాలనలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయన్న అమిత్ షా

## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు

- చెల్లికి వాటా ఇవ్వాల్సి వస్తుందని గెంటేశారు...
- కవిత కన్నీరు పెట్టుకున్నారు: జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి
- చెల్లిని ఇంట్లో నుంచి పంపిన వ్యక్తి మాగంటి సునీతను చూస్తారా అని ప్రశ్న
- కేటీఆర్ తన చెల్లి అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్న రేవంత్ రెడ్డి
- కేసీఆర్ వేల కోట్ల రూపాయల అక్రమాస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని కవితపై కుట్ర చేశారు
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి



హైదరాబాద్

చెల్లికి ఆస్తి ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో ఇంట్లో నుంచి గెంటేశారని, అందుకు కవిత కన్నీటి పర్యంతమయ్యారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సొంత చెల్లిని ఇంట్లోంచి పంపిన వ్యక్తి మాగంటి సునీతను బాగా చూసుకుంటారని ఎలా నమ్ముతామని ఆయన ప్రశ్నించారు. ముందుగా కేటీఆర్ తన చెల్లి అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. బోరబండలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. చెల్లికి అన్నం పెట్టని వ్యక్తి చిన్నమ్మ బిడ్డకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లుగా కేటీఆర్ తీరు ఉందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ వేల కోట్ల రూపాయల అక్రమాస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని కవితపై కుట్ర చేశారని ఆరోపించారు. తండ్రిని అడ్డం పెట్టుకుని వేల కోట్ల - మిగతా3లో



## సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్‌తో ఫేక్ బంధం.. భాజపాతో పేగు బంధం

- సీఎం చేస్తున్న రాజకీయ బెదిరింపులకు తెలంగాణ ప్రజలు తలవంచరు
- ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి ఇష్టారీతిన మాట్లాడుతున్నారు
- గత ఎన్నికల కంటే రెట్టింపు మెజార్టీ రాబోతోంది
- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.కోట్ల విలువైన భూమిని కాపాడటంలో దివంగత మాగంటి గోపీనాథ్ కృషి మరువలేనిది

హైదరాబాద్

సంక్షేమ పథకాలు రద్దు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తే... ఇదే జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా రహమత్ నగర్ డివిజన్‌లో పార్టీ అభ్యర్థి మాగంటి సునీతతో కలిసి రోడ్ షో నిర్వహించారు. శ్రీరాంనగర్ బస్ స్టాప్ కూడలిలో ప్రసంగించి కేటీఆర్... కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. సీఎం చేస్తున్న - మిగతా3లో



## రూ.10 వేలు ఇస్తే తీసుకోండి... ఓటు మాత్రం జాగ్రత్తగా వేయండి

- బీహార్ మహిళలకు ప్రియాంక గాంధీ పిలుపు
- ఎన్నికల్లో ఓట్లను కొనేందుకు రూ.10,000 పంచుతున్నారన్న ప్రియాంక
- డబ్బులు తీసుకున్నా మీ ఓటును అమ్ముకోవద్దని ప్రజలకు పిలుపు
- బీజేపీది డబుల్ ఇంజిన్ కాదు.. ఢిల్లీ నుంచి నడిచే సింగిల్ ఇంజిన్ అని విమర్శ
- నిరుద్యోగం, వలసలపై మోదీ, నితీశ్ సర్కార్ల వైఫల్యం

## మాపై దుష్ప్రచారంలో బీజేపీ, బీఆర్ఎస్ పోటీ



- ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకే సీఎం వ్యాఖ్యల వక్రీకరణ
- ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగలేదు... ఆగదు కూడా
- ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ఈ డైవర్షన్ డ్రామా
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మెజార్టీని పెంచుకునేందుకు కాంగ్రెస్ పని చేస్తుంటే... బీజేపీ, బీఆర్ఎస్ మాత్రం మాపై తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పోటీ పడుతున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డిగూడలోని శాలివాహన నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమ స్వార్థ రాజకీయాల కోసం బీఆర్ఎస్, బీజేపీ అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. ఈ ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ఇప్పుడు కొత్త డైవర్షన్ డ్రామాకు తెరదీశారని - మిగతా3లో

## నితీశ్ కుమార్ మా ముఖ్యమంత్రి అభ్యర్థి..

# 160 సీట్లు గెలుస్తాం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందని, నితీశ్ కుమార్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థి అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఎన్డీటీవీ నిర్వహించిన బీహార్ పవర్ ప్లే కాన్‌క్లేవ్‌లో ఆయన మాట్లాడుతూ, రాజకీయ అవగాహన కలిగిన రాష్ట్రాలలో బీహార్ ఒకటని అన్నారు. ఈ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎన్డీయేకు అనుకూలంగా ఉంటాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల తేదీలను ప్రకటించకముందే బూత్ స్థాయి నుంచి పాట్నా వరకు అన్ని పార్టీలు ప్రచారం ప్రారంభించాయని తెలిపారు. గత 20 ఏళ్లలో బీహార్‌లో అభివృద్ధికి పునాది వేశామని ఆయన పేర్కొన్నారు. నితీశ్ కుమార్ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని ప్రజలందరూ చెబుతున్నారని అమిత్ షా అన్నారు. గంగానదిపై నాలుగు వంతెనలు నిర్మించామని, మరో పది వంతెనలు నిర్మాణంలో ఉన్నాయని, ఇది సాధ్యమవుతుందని ఎవరూ ఊహించలేదని తెలిపారు. గతంలో దోపిడీలు, హత్యలు జరిగేవని, ఎన్డీయే హయాంలో అవి ఆగిపోయి అభివృద్ధి జరిగిందని ఆయన అన్నారు. అవకాశాలను వివిధ మార్గాల్లో సృష్టించవచ్చని




అమిత్ షా అన్నారు. తేజస్వి యాదవ్ 2 కోట్లకు పైగా ఉద్యోగాలు ఇస్తామని చెబుతున్నారని, అది బీహార్ బడ్జెట్‌ను చూస్తే సాధ్యం కాదని అన్నారు. ఆ హామీని నెరవేర్చడానికి ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ కంటే నాలుగు రెట్లు ఎక్కువ అవసరమని ఆయన పేర్కొన్నారు. బీహార్ నుంచి వలసలు తగ్గాలంటే ఇక్కడే స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించాలని అమిత్ షా సూచించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తాము నితీశ్ కుమార్ నాయకత్వంలోనే ముందుకు వెళుతున్నామని చాలాసార్లు స్పష్టం చేశామని అమిత్ షా అన్నారు. ఎన్డీయే గెలుస్తుందని, ఆయనే ముఖ్యమంత్రి అని ఆయన పునరుద్ఘాటించారు. గెలిచిన తర్వాత రాజ్యాంగ ప్రక్రియ ప్రకారం ముందుకు వెళతామని తెలిపారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 160 సీట్లలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మిగిలిన సీట్లను ప్రతిపక్షాలు, ఇతర పార్టీలు పంచుకుంటాయని ఆయన అన్నారు. ఓగత ఐదేళ్లలో ఏం చేశాం, తదుపరి ఐదేళ్లలో ఏం చేస్తామనే విషయాన్ని ప్రజలకు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తమ బలం గురించి ఆలోచించకుండా, కూటమి భాగస్వాములతో కలిసి పనిచేయడమే బీజేపీ విధానమని ఆయన స్పష్టం చేశారు. మహాఘట్‌బంధన్ అధికారంలోకి వస్తే తిరిగి జంగిల్ రాజ్ వస్తుందని హెచ్చరించారు. బీహార్ ప్రజలు ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.

## రూ.10 వేలు ఇస్తే తీసుకోండి...

# ఓటు మాత్రం జాగ్రత్తగా వేయండి

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీహార్‌లో ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసేందుకు రూ.10,000 చొప్పున పంచుతున్నారని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. శనివారం బెగుసరాయ్‌లోని బచ్‌వాడా అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన భారీ ఎన్నికల ప్రచార సభలో ఆమె ప్రసంగించారు. "ఎన్నికలకు ముందు ఏమీ ఇవ్వని పాలకపక్షాలు, ఇప్పుడు రూ.10,000 పంచుతున్నాయి. దీని అర్థం ఏమిటి? వారికిప్పుడు మీ అవసరం పడింది, అందుకే డబ్బు పంచుతున్నారు. వాళ్లు డబ్బులిస్తే తీసుకోండి, కానీ మీ ఓటును మాత్రం చాలా జాగ్రత్తగా వేయండి. మీ ఓటును వాళ్లు కొనడానికి వీల్లేదు" అని ప్రియాంక ప్రజలకు పిలుపునిచ్చారు. తాము కూడా హామీలు ఇస్తున్నామని, ఒకవేళ వాటిని నెరవేర్చకపోతే తమను అధికారంలోంచి దించేయవచ్చని ఆమె స్పష్టం చేశారు.



**నితీశ్, మోదీలపై ప్రశ్నల వర్షం**

బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై ప్రియాంక తీవ్ర విమర్శలు చేశారు. "గత 20 ఏళ్లుగా ఆయన బీహార్‌ను పాలిస్తున్నారు. ఇప్పుడు 1.5 కోట్ల ఉద్యోగాలు ఇస్తానంటున్నారు. మరి ఇన్నేళ్లుగా ఎందుకు ఇవ్వలేదు? ప్రజలను అమాయకులు అనుకుంటున్నారా?" అని ఆమె ప్రశ్నించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి అంశాలపై ఎన్డీయే ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందని, దేశంలోని పెద్ద కంపెనీలను తమ పారిశ్రామికవేత్త మిత్రులకు అప్పగించి, సామాన్యులకు ఏమీ ఇవ్వలేదని ఆరోపించారు.

**డబుల్ ఇంజిన్ కాదు.. ఢిల్లీ సింగిల్ ఇంజిన్**

బీజేపీ "డబుల్ ఇంజిన్" నినాదాన్ని ఆమె ఎద్దేవా చేశారు. "నరేంద్ర మోదీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం నడుపుతామంటున్నారు. నేను మీకు చెప్పాలనుకుంటున్నాను.. వాళ్లది డబుల్ ఇంజిన్ కాదు. అది ఢిల్లీ నుంచి నడిచే సింగిల్ ఇంజిన్. ఇక్కడ మీ మాటకే కాదు, మీ ముఖ్యమంత్రి మాటకు కూడా విలువ లేదు" అని ప్రియాంక విమర్శించారు. మోదీ, అమిత్ షా పాలనలో బీహార్ ప్రజలు జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని, ప్రభుత్వం మారితేనే ఈ వలసలు ఆగుతాయని అన్నారు.

**ఓట్ల తొలగింపు, కుల రాజకీయాలపై ఫైర్**

దేశంలో 65 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని ప్రియాంక ఆరోపించారు. "మీ ఓటును తొలగిస్తే, మీ హక్కును కాలరాసినట్లే" అని ఆమె అన్నారు. బీజేపీ నేతలను ఓట్ల దొంగలు అని అభివర్ణించిన ఆమె, మొదట మతం, కులం పేరుతో ప్రజలను విభజించారని, ఇప్పుడు ప్రజలు మేల్కోవడంతో ఓట్లను దొంగిలించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కులగణన ఆవశ్యకతను వివరిస్తూ, రాహుల్ గాంధీ సామాజిక న్యాయం గురించి మాట్లాడితే బీజేపీ నేతలంతా వ్యతిరేకించారని గుర్తు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో బీజేపీ కులగణనపై మాట మార్చిందని, ఆ తర్వాత కోర్టుకు వెళ్లి దాన్ని అడ్డుకుందని ఆరోపించారు. దేశంలో ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్‌లను జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించారని, గతం గురించి మాట్లాడితే బీజేపీ వాదనలు నిలబడవని ఆమె అన్నారు.

# ఎంత సంపాదన ఉంటే మనం పూర్?

కేరళ రాష్ట్రం పేదరికాన్ని జయించిందట. రాష్ట్రంలో కడు పేదలు అసలు లేరని ఆ రాష్ట్రం గొప్పగా ప్రకటించుంది. అంటే.. ఇక్కడ అందరూ ధనవంతులనేనా అర్థం? కాదు. పేదరికం అంటే డబ్బుల్లేకపోవడం మాత్రమే కాదు. కడు పేదరికం లేదా దుర్భర దారిద్ర్యం అనేదానికి నిర్వచనం వేరు. ఐక్యరాజ్య సమితి ఈ విషయంపై ఏం చెబుతుందంటే... మనిషి బతికేందుకు అత్యవసరమైన కనీస అవసరాలు తీరకపోవడమే కడు పేదరికం అని!. తినేందుకు తిండి, తాగేందుకు సురక్షితమైన తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, ఉండేందుకు ఒక గూడు, విద్య వంటివి ప్రాథమిక మానవ అవసరాలని ఐక్యరాజ్య సమితి చెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 70 కోట్ల మంది కడు పేదరికంలో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. వాతావరణ మార్పులు, యుద్ధం, ఆర్థిక అస్థిరతల వంటివి పరిస్థితిని మరింత దిగజారుస్తున్నాయి. ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని వణికించిన కోవిడ్-19 తరువాత అంతర్జాతీయంగా పేదరికం మళ్లీ పెరిగినట్లు తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. సరే.. మరి ఎంత ఆదాయం ఉంటే పేదరికాన్ని దాటినట్టు?. ప్రపంచబ్యాంకు నిర్వచనం ప్రకారం... రోజుకు 1.90 డాలర్ల సంపాదన ఉన్న వారు అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు. ఈ లెక్క 2016 నాటిది. 2024 నాటి లెక్కల ప్రకారం రోజుకు 2.66 డాలర్ల కంటే తక్కువ సంపాదించేవారు కటిక దరిద్రంలో ఉన్నట్టు. ఈ మొత్తం పర్చేసింగ్ పవర్ పారిటీకి తగ్గట్టుగా అంటే వివిధ దేశాల్లోని కాస్ట్ ఆఫ్ లివింగ్‌ను పరిగణలోకి తీసుకుని లెక్కించింది. కనీస అవసరాలను కూడా అందుకోలేనంత పేదలు ఎంతమంది



ఉన్నారో గుర్తించేందుకు ఈ లెక్క ఉపయోగపడుతుందని అంచనా.

ప్రాముఖ్యత ఏమిటి?

నిజజీవిత ఉదాహరణ ఒకదాన్ని పరిశీలిద్దాం... ఓ పల్లెలో అత్యధికులు రోజుకు 1.90 డాలర్ల కంటే తక్కువ సంపాదిస్తున్నారని అనుకుందాం. అప్పుడు ఈ పల్లెలోని కుటుంబాలు పోషకాహారం పొందలేరు. ఫలితంగా పోషకాహాల లోపాలు వస్తాయి. స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం అందుబాటులో లేకపోతే వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా తల్లిదండ్రులతో కలిసి పనికెళ్లే అవకాశం ఉంటుంది. ఇది వారి భవిష్యత్తును దెబ్బతీస్తుంది. ఇంత ప్రాముఖ్యత ఉంది కాబట్టే ఐక్యరాజ్య సమితి పేదరికం తొలగింపును సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో ఒకటిగా నిర్ధారించింది. ఆ దిశగా అన్ని ప్రయత్నాలూ చేస్తోంది. పేదరిక నిర్మూలన అనేది కేవలం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతోనే జరిగిపోదు. వీలైనంత ఎక్కువమంది పేదలకు పని కల్పించడం పేదరిక నిర్మూలనకు చాలా కీలకం. అయితే పని చేసేందుకు అవసరమైన పరిస్థితులు కూడా బాగా ఉండేలా చూసుకోవాలి. 2019లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 63 కోట్ల మంది కార్మికులుంటే.. వీరిలో 20 శాతం మంది ఆదాయం తమ కనీస అవసరాలను తీర్చుకునేందుకూ ఉపయోగపడలేదు. ఈ నేపథ్యంలో పేదరిక నిర్మూలన విషయంలో మానవ, కార్మిక హక్కుల పరిరక్షణ కూడా ముఖ్యమవుతుంది.

## అక్టోబర్ నెల లో రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు




**న్యూ ఢిల్లీ :** అక్టోబర్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. దాదాపు రూ.1.95లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్లయ్యాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 4.6శాతం పెరిగాయి. 2024 అక్టోబర్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రూ.1.87లక్షలుగా ఉన్నాయి. సెంట్రల్ జీఎస్టీ (అఊా), స్టేట్ జీఎస్టీ (ూఊా), ఇంటిగ్రేటెడ్ ఊా (ఎఊా) అన్నీ అక్టోబర్ నెలలో వృద్ధిని నమోదు చేయగా.. సెస్ వసూళఇళ్లు మాత్రం తగ్గాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో (ఏప్రిల్-అక్టోబర్) మొత్తం జీఎస్టీ వసూళ్లు 9 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2017లో జీఎస్టీని అమలు చేసినప్పటి నుంచి ఇదే అత్యధికం.భారత జీఎస్టీ వ్యవస్థ 2024-25లో రూ.22.08 లక్షల కోట్ల రికార్డు స్థూల వసూళ్లతో మైలురాయిని సాధించింది. ఇదిలా ఉండగా.. అక్టోబర్ నెలలో జీఎస్టీ రూ.1.87 లక్షల కోట్లు వసూలు జరిగాయి. ఆ మొత్తం 1.96 లక్షల కోట్లకు చేరింది. ఈ ఏడాది ఆగస్టులో ఈ మొత్తం రూ.1.86 లక్షలు కోట్లు వసూలవగా.. సెప్టెంబర్‌లో 1.89 లక్షలు కోట్లుగా నమోదైందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ గణాంకాలు తెలిపాయి. గతేడాదితో పోల్చినప్పుడు 4.6 శాతం వృద్ధి నమోదైంది. అయితే, గడిచిన నెలలతో పోల్చి చూస్తే సగటున 9 శాతం వృద్ధి కంటే తక్కువ నమోదైంది. అక్టోబర్ జీఎస్టీ వసూళ్లలో రూ.1.45 లక్షల కోట్లు దేశీయ వినియోగం నుంచి.. దిగుమతులపై సుంకాల ద్వారా రూ.50,884 కోట్లు వచ్చాయి. జీఎస్టీ రిఫండ్స్ రూ.26,934 కోట్లు మినహాయిస్తే.. నికర జీఎస్టీ వసూళ్లు రూ.1.69 లక్షల కోట్లుగా నమోదయ్యాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పేర్కొంది.ఇదిలా ఉండగా.. దసరా సమయంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు అమలులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. చాలా వస్తువులపై కేంద్రం జీఎస్టీని తగ్గించింది. దాంతో దసరా నవరాత్రి, దీపావళి దీపావళి సమయంలో భారీగా కొనుగోళ్లు జరిగాయి. జీఎస్టీ రేట్ల సవరణ తర్వాత వినియోగదారుల నుంచి డిమాండ్ కనిపించిందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది వినియోగం మరో పదిశాతానికిపైగా పెరిగే అవకాశాలున్నాయి. దాంతో అదనంగా రూ.20లక్షల కోట్ల మేర కొనుగోళ్లు జరగవచ్చని అంచనా వేస్తున్నారు. పండగ సీజన్‌లో వినియోగదారుల నుంచి బలమైన డిమాండ్, పన్ను విధానం, పెరుగుతున్న వినియోగం జీఎస్టీ వసూళ్లు పెరిగేందుకు కారణమని వినియోగం, పన్ను చెల్లింపులు సరైన దిశలో సాగుతున్నాయనేందుకు ఇది సానుకూలమని సూచికని కేపీఎంజీ ఇండియా భాగస్వామి అభిషేక్ జైన్ పేర్కొన్నారు.

## ఇతర పార్టీలతో పొత్తులు ఉండవు: ప్రశాంత్ కిశోర్



బిహార్‌లో తాము ఇప్పటివరకూ ఏ పార్టీలతో పొత్తు పెట్టుకోలేదని వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ చెప్పారు. ఎన్నికల తరువాత కూడా ఎలాంటి పొత్తులూ ఉండవని తేల్చి చెప్పారు. ఓ జాతీయ మీడియా సంస్థ ఏర్పాటు చేసిన సదస్సులో నేడు ప్రశాంత్ కిశోర్ ఈ కామెంట్స్ చేశారు ఈ ఎన్నికల్లో తమ పార్టీ ఎన్ని సీట్లు గెలుచుకుంటుందనే విషయంలో కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పార్టీలకు ప్రత్యామ్నాయంగా ప్రజలు తమను గుర్తిస్తున్నారని అన్నారు. అయితే, రాజకీయ పార్టీల తీరుతెన్నుల కారణంగా నిరాశలో ఉన్న ప్రజలు తమపై విశ్వాసంతో ముందడుగు వేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో తాము 150 సీట్లకు పైగా గెలవొచ్చని లేకపోతే 10 సీట్ల లోపునకు పరిమితం కావొచ్చని అంచనా వేశారు ఎన్నికల తరువాత కింగ్ మేకర్‌గా అవతరిస్తారా? అన్న ప్రశ్నకు ప్రశాంత్ కిశోర్ స్పందించారు. 'ఇలాంటి రాజకీయాలు మేము చేయము. ప్రజలు మాకు స్పష్టమైన మెజారిటీ ఇవ్వకపోతే మేము ఎప్పటిలాగే ప్రజా సేవ చేస్తూ కొనసాగుతాము. కావాలంటే ఇదే విషయాన్ని లిఖిత పూర్వకంగా చెబుతా.. ఎన్నికల ముందు, ఎన్నికల తరువాత మాకు ఎవరితోనూ పొత్తులు ఉండవు. స్పష్టమైన మెజారిటీ లేని సమయంలో పార్టీ నుంచి నేతలు మారే అవకాశం ఉంది. దీన్ని నేను అడ్డుకోలేను. డబ్బుపై ఆశ, సీబీఐ అంటే భయంతో ఇలాంటి పరిణామాలు జరుగుతాయి' అని అన్నారు 'ఉదాహరణకు ఈసారి ఎన్నికల్లో 30 మంది జన సురాజ్ అభ్యర్థులు గెలుస్తారనుకుందాం. వీళ్లు ప్రభుత్వ ఏర్పాటుకు కీలకంగా మారితే నా మాట వింటారా. నేతలు మా పార్టీని వీడతారా అని మిమ్మల్ని మీరు అడుగుతున్నారు. ఎన్డీయేకు మెజారిటీ తగ్గితే మా ఎమ్మెల్యేపై ఎలాంటి ఒత్తిళ్లూ తీసుకురాబోమని అమిత్ షాతో లిఖిత పూర్వకంగా రాయించుకుని రండి' అంటూ ప్రశాంత్ కిశోర్ పరోక్షంగా బీజేపీని టార్గెట్ చేశారు. 2013లో అర్వింద్ కేజ్రీవాల్ విజయానికి తన పంథాను పోల్చకూడదని కూడా అన్నారు. తామిద్దరం భిన్నమైన వ్యక్తులమని చెప్పారు.

## ఈసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టలేనని నితీశ్ కుమార్‌కు తెలుసు: కాంగ్రెస్ నేత కీలక వ్యాఖ్యలు



ఈసారి బీహార్ ముఖ్యమంత్రి పదవిని తాను చేపట్టలేనని నితీశ్ కుమార్‌కు తెలుసని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్ అన్నారు. నితీశ్ కుమార్‌కు ఆ విషయం తెలుసు కాబట్టే ఎన్నికల్లో ఎలాంటి హామీలు ఇవ్వడం లేదని అన్నారు.ఎన్నికల తర్వాత కొత్త ముఖ్యమంత్రి ఎవరు అనేది తెలుస్తుందని వ్యాఖ్యానించారు. మేనిఫెస్టో విడుదల సమయంలో బీజేపీ నితీశ్ కుమార్‌ను అవమానించిందని గెహ్లాట్ అన్నారు. బీహార్ ఎన్నికల్లో ఈసారి మహాఘట్‌బంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని జోస్యం చెప్పారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించినా నితీశ్ కుమార్‌ను మరోసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టనివ్వరని అంతకుముందు ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ అన్నారు. బీజేపీలోని గుజరాత్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు హైజాక్ చేశారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై ఆయన పరోక్ష విమర్శలు గుప్పించారు. బీహార్‌ను వారిద్దరే నియంత్రిస్తున్నారని ఆరోపించారు.

# క్రియేటివిటీ హబ్‌గా హైదరాబాద్

హైదరాబాద్ కేవలం ఐటీ రాజధానిగా మాత్రమే కాదు, భారతదేశపు క్రియేటివిటీ హబ్‌గానూ తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ వీఎఫ్ఎక్స్ యానిమేషన్ అండ్ గేమింగ్ అసోసియేషన్ (టీవీఏజీఏ) సంయుక్తాధ్వర్యంలో హైటెక్ సిటీలోని హెచ్ఐసీసీ లో రెండ్రోజుల పాటు 'ఇండియాజాయ్ 2025' పేరిట నిర్వహించనున్న ఇండియాస్ ప్రీమియర్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ కాంగ్రెగేషన్ ను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. సాంకేతికత, సృజనాత్మకత కలిసే చోటుగా హైదరాబాద్ పిక్సెల్, కవిత్వం, అవకాశాల నగరంగా ప్రపంచానికి మార్గ నిర్దేశం చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. క్రియేటివ్ రంగానికి చేయుతనిచ్చేలా క్రియేటివ్ ఫ్యూచర్స్ ఫండ్, ఈస్పోర్ట్స్ అకాడమీ, మహిళా క్రియేటర్ల కోసం ప్రత్యేక ప్లాట్‌ఫామ్‌ను ప్రభుత్వంతో కలిసి ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని సంబంధిత దిగ్గజ సంస్థలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 3.1 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశ గేమింగ్ పరిశ్రమ విలువ 20 శాతం సీఏజీఆర్ తో 2028 నాటికి 6 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్నారు. భారతదేశ మొత్తం వీఎఫ్ఎక్స్ అవుట్‌పుట్‌లో మన వాటా సుమారు 25 శాతం ఉండటం మనకు గర్వకారణమన్నారు. హైదరాబాద్ ఓటీటీ కంటెంట్ ప్రొడక్షన్ లో 35 శాతం వృద్ధి రేటు నమోదు కావడం ఇక్కడి ఎకో సిస్టంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఇమేజ్ టవర్, ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ సిటీ తదితరాల అందుబాటులోకి వస్తే ఈ ఎకో సిస్టం మరింత పటిష్టం అవుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో




కూడిన ఇమేజ్ టవర్ను వచ్చే ఏడాదిలో అందుబాటులోకి తెస్తామన్నారు. క్రియేటివిటీలో సానుభూతి, వైవిధ్యం, సస్టైనబులిటీ, భారతీయ గుర్తింపు ప్రతిబింబించేలా చొరవ తీసుకోవాలని యువ క్రియేటర్స్ కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం నియంత్రించేదిగా కాకుండా "కో క్రియేటర్"గా మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, యువ కథానాయకుడు తేజ సజ్జా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్, టీవీఏజీఏ ప్రెసిడెంట్ రాజీవ్ చిలక, కార్యదర్శి మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని సింగరేణి అంబులెన్స్‌లు

**అదిలాబాద్ :** పుడమి తల్లి ఒడిలో పని చేస్తూ నల్లబంగారాన్ని వెలికి తీసే కార్మికుల ఆరోగ్యంపై స్థానిక సింగరేణి అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఒకే కుటుంబం ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అంటూ నినా దాలను ప్రచారం చేసుకున్నప్పటికీ అవి ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నాయి. నిరంతరం శ్రమిస్తూ సింగరేణికి సిరులు కురిపిస్తున్న కార్మికుల ఆరోగ్యం సంక్షేమం ఏరియా అధికారులు పట్టింపే లేకుండా వ్యవహరిస్తున్నా రు. కార్మికుల ఆరోగ్య భద్రతపై వివక్ష ప్రదర్శిస్తున్నారు. ఏరియా ఆసుపత్రిలో అంబులె న్స్ నిర్వహణలో అత్యంత నిర్లక్ష్యం వహిస్తూ, కార్మికుల ఆరోగ్యలపై అలసత్వం వహిస్తున్నా రు. ఏరియా ఆసుపత్రిలో మార్చురీ అంబులెన్స్ వాహన సేవలు కార్మికుల్లో తీవ్ర అం దోళన కలిగిస్తున్నాయి. కార్మికుల ఆరోగ్యం కోసం లక్షలలో టెండర్ ద్వారా పొందిన మార్చురీ అంబులెన్స్ కాంట్రాక్టర్ కార్మికులకు సేవలనుఅందించడంలో విఫలం చెందారనే ఆరో పణలు వినిపిస్తున్నాయి. కార్మిక కుటుంబాలకు ఆరోగ్యల కోసం వినియోగించాల్సిన అంబులెన్స్నునిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్నారు. వాహన ఫిట్నెస్ సమయంలో విటిసి ఓ పామ్ దరఖాస్తు లో తెలిపిన డ్రైవర్ లతో కాకుండా అ నుభవం లేని డ్రైవర్లతో వాహనాన్ని నడిపిస్తున్నారనే చర్చ సాగుతుంది. నిబంధనల మేరకు ముగ్గురు డ్రైవర్లు ఉండాల్సిన చోట ఇద్దరి తోనే విధులను నిర్వహిస్తు మమ అని పిస్తున్నారు. ఇదే అంబులెన్స్ కు ఫిట్నెస్ సమయంలో ఆటో వర్క్ షాప్ లో కూడా అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఓ అధికారి ఆదేశాలతో అడ్డగోలుగా అనుమతుల ను మంజూరు చేశారనే విమర్శ లు వినిపిస్తున్నాయి.ఏరియా ఆసుపత్రిలో కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం అంబులెన్స్ వాహనాలను ప్రతి మూడేళ్లకు ఒకసారి మార్చి టెండర్లు పిలిచి నూతన వాహనాలను ఏర్పాటు చేస్తారు. కానీ మార్చురీ అంబులెన్స్ టెండర్ మే నెలలో వర్క్ ఆర్డర్ ఇవ్వగా నాటి నుండి నేటి వరకు సంస్థ నిబంధనలను పట్టించుకోకుం డానే ఓ అధికారి అండదండలతో నెలవారి బిల్లులను డ్రా చేస్తున్నట్లు తెలుస్తుంది. గత కొన్ని నెలల క్రితం అంబులెన్స్ పర్యవేక్షణను




తనిఖీ చేసిన ఆస్పత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. నెలవారి బిల్లులు చెల్లిస్తు న్నా మని, మార్చురీ వాహనంగానే కాకుండా అత్యవసర సమయంతో వినియోగించేందు కు మల్టీ పర్పస్ గా ఉండాలని, ఆక్సిజన్ సిలిండర్, స్ట్రెక్చర్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని 2025 ఆగస్టు 1న కాంట్రాక్టర్ ను లేఖ ద్వారా ఆదేశించారు. కానీ ఆ వాహన యజమాని ఏమాత్రం ఈ సూచనలను పట్టించుకోకుండాసౌకర్యాల ఏర్పాటు లేకుం డా పాత పద్ధతిలో నెట్టుకొస్తున్నారు.కార్మికుల ఆరోగ్యం కోసం సంస్థ ఏర్పాటు చేసిన అంబులెన్స్ వాహన సేవలు కార్మి కులకు అందడం లేదనే ఆరోపణలుఉన్నాయి. ఈ వాహనాన్ని రోజువారీగా అధికా రుల పనులకు తిప్పుతూ,స్టేషనరీ, మందుల తరలింపుకు వినియోగిస్తు న్నారు. రోజువారి సేవకు కిలోమీటర్ల మేర రీడింగ్ ను చూపుతూ లక్షల్లో బిల్లులు పొందేందుకు ఓ అధికారి సహకరిస్తున్నట్లు ఉద్యోగులు, కార్మికులు ఆరోపిస్తున్నారు. కార్మికుల ఆరోగ్య భద్రత పై మాత్రం ఆ ఏరియా అధికారి నిర్లక్ష్యం వహిస్తున్నారని కార్మికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సింగరేణి సీ అండ్ అండ్ ఎండి,అధికారులు స్పందించి ఏరియా ఆసుపత్రిలో అంబులెన్స్ వాహనాల నిర్వహణపై దృష్టి కేంద్రీకరించి కార్మికుల ఆరోగ్య భద్రతకు అధికారులు చర్యలు చేపట్టాలని కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

# అదీ సజ్జనార్ సార్ అంతే
## ఎస్ ఐను అడ్డంగా బుక్ చేసిన పోలీస్ బాస్

**హైదరాబాద్ :** చేనుకు రక్షణగా కంచె ఉండాలి. కానీ కంచె చేనును వేయకూడదు. అలాంటి పని ఈ ఎస్ఐ చేశాడు. సమాజానికి కంటగింపుగా మారిన వ్యక్తిని కాపాడాడు. మోసాలు చేసి వేల కోట్లు సంపాదించిన వ్యక్తిని వదిలిపెట్టి.. ఖాకీ చొక్కకూ ఉన్న మర్యాదను నాశనం చేశాడు. సమాజంలో పోలీసులకు ఉన్న గౌరవాన్ని పోగొట్టాడు. కానీ చివరికి ఆ ఖాకీ దొరికిపోయాడు. అయితే ఈ వ్యవహారంలో అనేక మలుపులు చోటుచేసుకున్నాయి. ఇంతకీ ఆ దొంగ ఖాకీ ఎలా దొరికాడంటే..ఓ వ్యక్తి దాదాపు 3,000 కోట్ల ఆర్థిక నేరానికి పాల్పడ్డాడు. హైదరాబాద్ నుంచి ముంబై వెళ్ళిపోయాడు. ఈ క్రమంలో అతడిని హైదరాబాద్ తీసుకురావడానికి పోలీసులు టాస్క్ ఫోర్స్ బృందాన్ని ముంబై పంపించారు. అక్కడికి వెళ్ళిన తర్వాత ఆ టాస్క్ ఫోర్స్ బృందంలో ఉన్న ఎస్ఐ శ్రీకాంత్ ఆలోచన మరో విధంగా మారింది. ఏకంగా దొంగకు సద్దికూడు మాయడానికి సిద్ధమయ్యాడు. అంతేకాదు అతని ద్వారా డబ్బులు తీసుకొని కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేశాడు.వాస్తవానికి ఆ నేరస్థుడిని ముంబైలో పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణ నిమిత్తం హైదరాబాద్ తీసుకుని వస్తుండగా శ్రీకాంత్ అడ్డగోలు వ్యవహారానికి పాల్పడ్డాడు. ఆ ఆర్థిక నేరగాడితో రెండు కోట్లకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అంతేకాదు అతడిని ముంబై తీసుకొస్తుండగా శ్రీకాంత్ వదిలేసాడు.రెండు కోట్లను శ్రీకాంత్ పై అధికారులకు కూడా




ఇచ్చినట్టు తెలుస్తోంది. శ్రీకాంత్ తో పాటు అధికారుల పాత్ర పై పోలీసు ఉన్నతాధికారులు దర్యాప్తు జరిపారు. తుది నివేదికను సిపి సజ్జనార్ కు అందజేయడంతో.. ఆయన సదరు ఎస్ఐపై చర్యలు తీసుకున్నారు. అతడిని సస్పెండ్ చేయడంతో పాటు.. అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.ఆ ఆర్థిక నేరగాడిని హైదరాబాద్ తీసుకొస్తుండగా ఎస్ఐ శ్రీకాంత్ పోలీసులను ఏ మార్చాడు. తాను మాత్రం నిందితుడితో వచ్చే విధంగా ప్రణాళిక రూపొందించుకున్నాడు. మిగతా పోలీసులను వేరే వాహనంలో పంపించాడు. రెండు వాహనాలకు దాదాపు 30 కిలోమీటర్ల దూరం ఉండే విధంగా ప్రణాళిక రూపొందించుకున్నాడు. వస్తుండగానే ఆర్థిక నేరగాడు కుటుంబ సభ్యులకు ఎస్ఐ ఫోన్ చేశాడు.ఓ హోటల్ వద్దకు వచ్చి రెండు కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో ఆర్థిక నేరగాడి కుటుంబ సభ్యులు హోటల్ వద్దకు వచ్చి రెండు కోట్లు ఇచ్చి వెళ్లిపోయారు. ఆ తర్వాత నిందితుడిని ఎస్ఐ వదిలిపెట్టాడు. అంతేకాదు తాను హోటల్ వద్ద వాహనం ఆపినప్పుడు అతడు పారిపోయాడని ఉన్నతాధికారులకు చెప్పాడు. ఈ విషయం డిపార్ట్మెంట్ అధికారులకు అనుమానంగా అనిపించడంతో ఎంక్వయిరీ మొదలుపెట్టారు.

అన్ని విధాలుగా పరిశీలించి ఆర్థిక నేరగాడి కుటుంబ సభ్యుల వద్ద డబ్బులు తీసుకొని వదిలేసాడని నిర్ధారణకు వచ్చారు. శ్రీకాంత్ 2020 బ్యాచుకు చెందిన అధికారి. అయితే అతడు కొంతకాలంగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

రూ.3 వేల కోట్ల ఆర్థిక నేరం చేసిన నిందితుడిని రూ.2 కోట్లు తీసుకొని వదిలేసిన టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్‌పై సస్పెండ్

శ్రీకాంత్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన సీపీ సజ్జనార్

ఆర్థిక నేరస్తుడిని ముంబయిలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకొస్తుండగా, రూ.2 కోట్ల డీల్

## మాపై దుష్ప్రచారంలో బీజేపీ, బీఆర్ఎస్ పోటీ

-మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తమకు అనుకూలంగా వక్రీకరించుకొని మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మా ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ఏ ఒక్క ప్రధాన సంక్షేమ పథకాన్ని రద్దు చేయలేదని, ఆపలేదన్నారు. అలాంటి ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి యుద్ధం చేసి గెలిచిన చక్రవర్తిలా ఫీల్ అవుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేను రాజు కాదు అని ప్రజల సొమ్ముకు ధర్మకర్త మాత్రమే అని ఇప్పటికే ఎన్నోసార్లు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని, ఈ విషయంలో మా చిత్తశుద్ధిని శంకించే అర్హత బీఆర్ఎస్ కు గానీ బీజేపీకి గానీ లేదన్నారు. ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎవరికీ అన్యాయం జరగదని, జరగనివ్వమన్నారు. అక్రమ నిర్మాణాలు తొలగించే ముందు, పేదలకు పునరావాసం కల్పించాకే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో అధికారుల అత్యుత్సాహాన్ని సహించమన్నారు. ఇప్పటికైనా ప్రజల తీర్పును గౌరవించి, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని కోరారు. ప్రతిపక్షాల జూటా మాటలు నమ్మి మోసపోవద్దని, తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే అజెండాగా ముందుకెళ్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ కు మద్దతు తెలిపిన మాదిగ దండోరా, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా, టి.ఎం.ఆర్.పి.ఎస్, ఉస్మానియా యూనివర్సిటీ టీజీఆర్ఎస్ఏ తదితర 9 దళిత సంఘాల ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాథ్, ఎమ్మెల్యేలు విజయ రామారావు, మక్కన్ సింగ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, మాజీ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

## బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

రూపాయలు సంపాదించారని స్వయంగా కవిత చెప్పారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంలో మూడుసార్లు బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత అభివృద్ధి బాధ్యతను తాను తీసుకుంటానని అన్నారు. ఇక్కడికి విజయోత్సవ ర్యాలీకి వస్తామని, పీజేఆర్ బోరబండగా నామకరణం చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. పీజేఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ప్రాంతానికి అవసరమైన నిధులు ఇస్తామని తెలిపారు. మూడు సార్లు భారత రాష్ట్ర సమితికి అవకాశం ఇచ్చారు.. కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది. విజయోత్సవ ర్యాలీకి వచ్చి పీజేఆర్ బోరబండ చౌరస్తాగా నామకరణం చేస్తాం. పీజేఆర్ విగ్రహం ఏర్పాటుచేసి.. ఇక్కడి సమస్యలు పరిష్కరిస్తాం. జూబ్లీహిల్స్ ప్రాంతానికి అవసరమైన నిధులు ఇస్తాను. పట్టాలున్నవారికి ఇందిరమ్మ ఇళు ఇచ్చే బాధ్యత నాది" అని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్‌తో ఫేక్ బంధం.. భాజపాతో పేగు బంధం

-మొదటిపేజీ తరువాయి

రాజకీయ బెదిరింపులకు తెలంగాణ ప్రజలు తలవంచరని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్‌లో ఎవరైనా కాంగ్రెస్ నేతలు ప్రజలను భయపెడితే... తెలంగాణ భవన్ ఎల్లప్పుడూ తెరిచే ఉంటుందని, వారి సంగతి తాము చూసుకుంటామని అన్నారు. ఉపఎన్నికలో భారత రాష్ట్ర సమితి విజయం ఖాయమైందన్న ఆయన... ఇప్పటి వరకు వచ్చిన సర్వేలన్నీ ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని, గత ఎన్నికల కంటే రెట్టింపు మెజార్టీ రాబోతోందని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.కోట్ల విలువైన భూమిని కాపాడటంలో దివంగత మాగంటి గోపీనాథ్ కృషి మరువలేనిదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్‌తో ఫేక్ బంధం.. భాజపాతో పేగు బంధం ఉందని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరు చెప్పి పేదల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తుండటంతో ప్రజలు భయపడుతున్నారని... తప్పు మీద తప్పు చేస్తున్న రేవంత్ సర్కార్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు.

## ఒక్కొక్కరుగా దూరమౌతున్న మంత్రులు

-మొదటిపేజీ తరువాయి

చేయమని పురమాయించడం వల్లనే ఇన్ని సమస్యలు వస్తున్నాయని.. వారు రాజ్యంగేతరశక్తులుగా మరి చిక్కులు తెచ్చి పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీలో ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. గతంలో మంత్రిగా ఉన్న పొంగులేటి..రేవంత్ రెడ్డి చుట్టూ ఎక్కువగా కనిపించేవారు. కానీ ఇప్పుడు ఆయనకు బదులుగా.. ఇతరులు కనిపిస్తున్నాయి. ఆ కోటరీతో వస్తున్న సమస్యల వల్ల సీఎం ఇమేజ్ దెబ్బతింటోందన్న అభిప్రాయం కూడా ఉంది. రాజకీయాల్లో ముఖ్య పదవుల్లో ఉండే వారి బలహీనత ఏమిటంటే.. తన చుట్టూ ఉన్న కోటరీపై బయట నుంచి చాలా విమర్శలు వస్తున్నా చర్యలు తీసుకోలేరు. ఎందుకంటే వారిని తన నుంచి దూరం చేయడానికి చేస్తున్నారేమో అని వారనుకుంటారు. అలాగని తన చుట్టూ ఉన్న వారు చేస్తున్న పనులు ఆయన దృష్టికి పూర్తిగా రావు. దాని వల్ల అసలు నష్టం జరిగిన తర్వాతనే తెలుసుకోగలుగుతారు. ఏపీలో సీఎం జగన్ అలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నారని.. ఒకప్పుడు కోటరీలో భాగంగా ఉండి.. తర్వాత కోటరీ కారణంగానే కనిపించకుండా పోయిన విజయసాయిరెడ్డి బాధపడ్డారు. ఇప్పుడు రేవంత్ కడా అదే అనుభవంతో జాగ్రత్తపడాలని ఎక్కువ మంది సలహాలిస్తున్నారు. మరి రేవంత్ కు ఈ అంశంపై స్పష్టత ఉందో లేదో మరి.

## బ్రీత్ ఆనలైజర్ ప్రామాణికం కాదా..

**హైదరాబాద్ :** డ్రంకన్ డ్రైవ్‌ను అరికట్టేందుకు పోలీసులు బ్రీత్ అనలైజర్‌ను ప్రధానంగా వాడుతున్నారు. ఇప్పుడు దీన్ని చాలా కంపెనీలు, సంస్థలు కూడా వాడుతున్నాయి. ఉద్యోగులు, ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ పరీక్షలు చేస్తుంటారు. అయితే దీనిపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఒక ఉద్యోగిని తీసేందుకు కేవలం ఈ పరీక్షలను ఆధారంగా చేసుకోవద్దని స్పష్టం చేసింది. తర్వాత పరీక్షలు నిర్వహించి ఉద్యోగం తీయడంపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. బ్రీత్ అనలైజర్ పరీక్షలు ఆర్టీసీలో కూడా చేస్తున్నారు. ఉద్యోగానికి వచ్చిన వెంటనే డ్రైవర్, కండక్టర్లకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనుమానం ఉన్న వారిని పక్కన పెడుతున్నారు. ఇలాంటి కేసులో ఏకంగా ఓ ఉద్యోగిని ఉద్యోగం నుంచి తొలగించడాన్ని తెలంగాణ హైకోర్టు తప్పుపట్టింది. కేవలం బ్రీత్ అనలైజర్ పరీక్షతో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సరికాదని తేల్చి చెప్పింది. రక్త పరీక్షలు ఇతర పరీక్షలు నిర్వహించిన తర్వాతే చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మదిరి డిపోకు చెందిన డ్రైవర్‌ను డిపో మేనేజర్ ఉద్యోగం నుంచి తొలగించారు. ఏప్రిల్ 25న తీసుకున్న ఈ నిర్ణయం వివాదాస్పదమైంది. మద్యం సేవించి ఉద్యోగానికి వచ్చారని, అంతే కాకుండా స్థానికంగా జరిగిన ధర్నాలో కూడా పాల్గొన్నారనే కారణంతో ఈ చర్యలు తీసుకున్నారు. తన వాదన వినకుండా ఇలాంటి చర్యలు తీసుకోవడంపై ఆయన కోర్టును ఆశ్రయించారు. తనకు మద్యం అలవాటు లేకపోయినా బ్రీత్ అనలైజర్? పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని ఉద్యోగం నుంచి తీసేశారని పిటిషన్ దాఖలు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేసును విచారించిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు బ్రీత్ అనలైజర్ పరీక్షలు కేవలం ప్రాథమిక ఆధారమేనని స్పష్టం చేశారు. వీటి ఆధారంగానే ఉద్యోగం నుంచి తీసేంత చర్యలు సరికాదని పేర్కొన్నారు. రక్త, మూత్ర నమూన పరీక్షలు చేసిన తర్వాత నిర్ధారించుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ డిపో మేనేజర్ తీసుకున్న చర్యలు చట్టవిరుద్ధమని తెలిపారు. అంతే కాకుండా ధర్నాలో చాలా మంది పాల్గొన్నప్పటికీ కేవలం ఒక వ్యక్తిపై తీసుకున్న చర్యలు కక్షపూరితంగా ఉన్నట్టు కనిపిస్తోందని కోర్టు అనుమానం వ్యక్తం చేసింది. అందుకే డిపో మేనేజర్ ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసింది కోర్టు. తిరిగి డ్రైవర్‌ను ఉద్యోగంలో తీసుకోవాలని ఆదేశించింది.

## సంపాదకీయం

# మారిషస్‌లో భారతీయుల జీవితాలు

మారిషస్ ద్వీపంలో భారతీయ కార్మికుల రాకను గుర్తు చేసు కోవడానికి మారిషస్ నవంబర్ నెల 2వ రోజును భారతీయ రాక దినోత్సవంగా జరుపుకుంటుంది. 1834లో ప్రైవేట్ ఇంపోర్టేషన్ స్కీమ్ క్రింద భారతీయులు మారిషస్ కు జీవనోపాధి కోసం వలసకార్మికులుగా వెళ్లడం ప్రారంభించారు. అదే సంవత్సరం ఆగస్టు నెలలో బొంబాయి నుండి సారాలో 39 మంది ఉచిత కూలీలతో కూడిన బ్యాచ్ కాలనీకి చేరుకుంది. ఈ కార్మికులు నవంబర్ 2, 1834 ఆదివారం నాడు కాలనీకి చేరుకున్నారు. వారి ల్యాండింగ్‌కు నవంబర్ 3 సోమవారం నాడు అనుమతి లభించింది. మరుసటి రోజు వారు మారిషస్ గడ్డపై అడుగు పెట్టారు. అక్కడ వారు 'ఆంటోయినెట్' షుగర్ ఎస్టేట్లో పనికి వెళ్లారు. వీరికి నెలవారీ జీతం ఐదు రూపాయలు కాగా ఆరు నెలల జీతం అడ్వాన్స్ పొందారు. 1843 సంవత్సరంలో దాదాపు 35 ఓడల్లో భారతీయులు మారిషసు వలస వచ్చారు. వారిని తీసుకుని వచ్చిన ఓడల పేర్లు సిటీ ఆఫ్ లండన్, కింగ్ స్టన్, ఫ్లవర్ ఆఫ్ ఉగీర్, సుల్తాన్, సిరంగపట్నం, బాబా బ్రాహ్మిన్, కోరంగి పికెట్ మొదలైనవి. నేడు మారిషస్ జనాభాలో 68% కంటే ఎక్కువ మంది భారతీయ మూలానికి చెందిన వారు, సాధారణంగా ఇండో - మారిషియన్లు అని పిలుస్తారు. భారతీయ ఆగమన దినోత్సవాన్ని పురస్కరించుకుని, మారిషస్ పోస్ట్ 1978లో 1.50 మారిషస్ రూపాయల విలువ కలిగిన స్టాంపును విడుదల చేసింది. ఆఫ్రికా ఖండ తీర ఆగ్నేయ తీరప్రాంతాల్లో 2000లో మీటర్ల దూరంలో హిందూ మహా సముద్రంలో ఉన్న ద్వీప దేశం మారిషస్. 2040 చ.కి.మీల వైశాల్యం కలిగి, పోర్టు లూయిస్ రాజధానిగా దాదాపు 12 లక్షల పై చిలుకు జనాభా కలిగి, ఆంగ్లం, తెలుగు అధికార భాషలుగా, మారిషియన్ క్రియోల్, ఫ్రెంచి, చైనీస్ ఉర్దూలతో పాటు, భోజ్‌పూరి, మరాఠీ, తమిళం, ఉర్దూ తదితర భారతీయ ప్రాంతీయ భాషలుగా కలిగి ఉంది. 1630– 1710 డచ్ కాలనీగా 1715 –1810 మధ్య ఫ్రెంచ్ కాలనీగా తర్వాత 1968 వరకు బ్రిటిష్ కాలనీల నుండి తర్వాత స్వాతంత్రం పొందింది. 1903లో పైచెల్లిసును ప్రత్యేక కాలనీ గా రూపొందించిన తర్వాత మారిషస్ క్రమానుగత అభివృద్ధి జరుగు తున్నది. ఆఫ్రికా దేశాల మానవ అభివృద్ధి జాబితాలో ద్వితీయ స్థానంలో ఉన్న మారిషస్ హిందూ యిజం అతి పెద్ద మతంగా ఉన్న ఏకైక ఆఫ్రికా దేశంగా ప్రత్యేకతను కలిగి ఉంది. రైతులు చెరకు పొలాలలో పని చేయడానికి పెద్దసంఖ్యలో భారత దేశం నుండి కార్మికులను తీసుకు వచ్చారు. 1834 - 1921 మధ్యలో ద్వీపంలో సుమారు 5 లక్షల మంది కార్మికులు పనిచేసారు. ప్రైవేటు వ్యవసాయ దారుల క్రింద కూలీలుగా పనిచేయటానికి 1835 లో కిష్టమ్, వెంకటపతి, అప్పయ్య అనే ముగ్గురు తెలుగు వారు కాంది శీకులుగా తొలిసారిగా మారిషస్‌లో అడుగు పెట్టారు. ఆ మరుసటి సంవత్సరం గౌంజన్ అనే ఓడలో దాదాపు 30 మంది తెలుగు వారు ఆ ద్వీపంలో కాలు పెట్టారు. కాకినాడ సమీపాన వున్న 'కోరంగి' రేవు నుండి బయలు దేరి వచ్చినందుకు వాళ్లని "కోరంగి వాళ్ళు" అని, వారు మాట్లాడే తెలుగు భాషకు 'కోరంగి భాష' అని పిలిచేవారు. 1843 సంవత్సరంలో కోరంగి పికెట్ అనబడే 231 టన్నుల బరువు నాలుగైదు తెర చాపలు గల బార్క్ అనే మాదిరి ఓడ రెండు సార్లు ప్రయాణం చేసి దాదాపు రెండు వందల మందిని మారిషస్ దీవికి చేర్చింది. 1834లో పుట్టిన ఊళ్లను విడిచి, చెరుకు తోటల్లో పని చేసేందుకు కూలీలుగా మారిషస్ వెళ్లిన తెలుగు వారు మాత్రం తమ తరువాతి తరం వారు కూడా తెలుగు భాషను ప్రేమించి, మాట్లాడేలా పునాది వేశారు. మాతృ భాషకు బ్రహ్మో త్సవం జరిపారు. తెలుగుకు పట్టాభిషేకం చేస్తున్నారు. వారు తమతో తీసుకెళ్లిన వ్యవసాయ పరికరాలైన పలుగు, పారతో పాటు "పెద్ద బాలశిక్ష, రామాయణ, మహాభారతం" వంటి ఇతిహాస గ్రంథాలు, అక్కడి వారిని తెలుగు వారసులుగా తీర్చిదిద్దే ప్రయత్నానికి దోహద పడుతు న్నాయి. అవే ఇప్పటి ఆరవ తరం తెలుగువారూ భాషాయజ్ఞంలో మమేకం కావడానికి కొండంత ఆసరాగా నిలుస్తున్నాయి. మారిషస్ దేశానికి వెళ్లిన తెలుగువారు తొలుత తమ భాషా, సాంప్రదాయాలను నిలుపు కోవడానికి ఇబ్బందులను ఎదుర్కొన్నా, అక్కడికి వెళ్లిన వారిలో మేబర్ ప్రాంతానికి చెందిన పండిట్ గుణ్ణయ్య 1930లో తెలుగు భాషా వికాసానికి నడుం కట్టారు. ఇలా 1947లో ముందు మారిషస్ ఆంధ్ర మహా సభ, తర్వాత నామాంతరం చెంది మారిషస్ "తెలుగు మహా సభ"గా ఆవిర్భవించింది. దాన్ని వారు తెలుగుభాషామ తల్లి ఆలయంగా భావిస్తున్నారు.. ప్రస్తుతం మారిషస్ దేశంలో తెలుగు కుటుంబాల్లో ఆరవతరం వారు సైతం, తమ పెద్దలు వేసిన బాటలో నడుస్తుండటం ఇక్కడి తెలుగు వారికి స్ఫూర్తిదాయక అంశం. మారిషస్ దీవిలోని మొత్తం జనాభా దాదాపు 13 లక్షలైతే, తెలుగువారు 1లక్షమందికి పైగా ఉన్నారు. వీరికోసం సుమారు 300 తెలుగు పాఠశాలలు నడుస్తుండగా, 190 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. ప్రాథమిక తరగతులలో దాదాపు 10 వేల మంది విద్యార్థులు తెలుగు మాధ్యమంలో విద్యను అభ్యసి స్తున్నారు. మాధ్యమిక, ఉన్నత విద్యలో తెలుగు ద్వితీయ భాషగా ఉంది. ఉన్నత విద్యకోసం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పని చేస్తుంటే, తెలుగు మహాసభ, తెలుగు సాంస్కృతిక మండలి, తెలుగు యువ సంఘం, అనేక ఉప సంఘాలు సమన్వయంతో పని చేస్తున్నాయి. వీటికి మారిషస్ రిపబ్లిక్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, పూర్తిస్థాయిలో ఆర్థికంగా చేయూత నిస్తున్నది. ఫ్రెంచికి దగ్గరగా ఉండే "క్రియోల్" వారి మాతృభాష అయినా, స్వభాషాభిమానంతో, తెలుగును ద్వితీయ భాషగా ఎంచుకొని తెలుగును బతికిస్తున్నారు. ముఖ్యంగా ధర్మపురి నరసింహ శతకం, వేమన శతక పద్యాలకు వారు పెద్దపీట వేయడం, క్షేత్రయ్య అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు కీర్తనలు, నరసింహ శతకం, నేర్చుకోవడంతోపాటు తెలుగు సంప్రదాయాలనూ పూర్తిస్థాయిలో పాటించడం విశేషం. ఇటీవల అక్కడి విద్యార్థులే ఓ కథా సంకలనం వెలువరించడం వారికి తెలుగు గల అభిమానానికి, ప్రేమకు తార్కాణం. మారిషస్‌లో ఓ ఆరాధ్య భావంతో తెలుగుకు బ్రహ్మోత్సవాలు 2018లో ఆగస్టు 20నుండి నిర్వహించి, అందులో భాగంగా, పద్యపఠన పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతి ప్రదానంతో పాటు ఒక్కోరోజు ఒక్కో తెలుగు సాంప్రదాయంపై అవగాహన కల్పించేందుకు వీలుగా సదస్సులను నిర్వహించారు. మారిషస్ దీవిలో తెలుగు భాషోన్నతికి సర్వస్వాన్ని ఫణంగా పెట్టి "సంజీవ నరసింహ అప్పడు" పని చేస్తున్నారు. ఆయన ఆ దేశ తెలుగు పరీక్షల విద్యాధికారి, రేడియో వ్యాఖ్యాత, జర్నలిస్ట్. మారిషస్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ తెలుగు విభాగ అధికారి. తెలుగు ప్రాంతాలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ అక్కడి తెలుగు వికాసానికి కృషి చేస్తున్నారు. తెలుగు తనాన్ని నిలుపు కొనేందుకు మారిషస్ తెలుగు మహాసభ, అక్కడి ప్రభుత్వం గట్టి సంకల్పంతో పని చేస్తున్నాయి. తెలుగు మహాసభ దేశ రాజధాని పోర్టు లూయిస్ లోని రాయల్ రోడ్డులో ప్రధాన కార్యాలయం కలిగి, ఏడు ప్రాంతీయ కమిటీలు, 90 శాఖలు క్రియా శీలకంగా పని చేస్తున్నాయి అంటే, ఆ సంస్థ తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషి చెప్పకనే చెబుతున్నది. తెలుగు వారికి ప్రీతి పాత్రమైన ఉగాదితో పాటు వినాయక చవితి, దీపావళి, సంక్రాంతి జాతీయ సెలవుదినాలుగా పాటించడం గమనార్హం. తెలుగు వారి సంస్కృతి ప్రతీకలైన పండగలు, పబ్బాలు ఆచరిస్తున్నారు. ప్రస్తుతం తెలుగువారిచే నిర్మితాలైన 350 దేవాలయాలూ తెలుగు భాషా వికాసానికి కేంద్రాలుగా ఉన్నాయి.


# అవినీతి రహిత భారతం సాధ్యమేనా !



ఎక్కడ, ఎప్పుడూ చూసినా అవినీతి దుర్వాసనలు గుప్పుమంటున్నాయి. అనాదిగా స్థానిక సంస్థల నుంచి కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖల వరకు అన్ని విభాగాల్లో/స్థాయిల్లో అవినీతి భూతం రెచ్చిపోతున్నది. వార్డు మెంబర్ నుంచి కేంద్ర మంత్రుల వరకు అన్ని విభాగాల్లో ఆయా స్థాయిలో అవినీతి చెదలు దేశ శ్రేయస్సును భోంచేస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో పని కావాలంటే అమ్యామ్యాలు ముట్టచెప్పాల్సిన అనివార్య అగత్యం ఏర్పడింది. అక్రమార్జనలకు అంతు లేకుండా పోతున్నది. అవినీతి నిరోధక శాఖలు ప్రతి రోజు ఏదో ఒక అవినీతి చేపను వలపన్ని పట్టుకుంటున్నది, తర్వాత అవినీతికి తలవంచి వదిలేస్తున్నది. స్కామ్‌లు, లంచాలు నిత్యకృత్యం అయ్యాయి. ప్రభుత్వ శాఖలో పని జరగాలంటే ముట్టచెప్పాల్సిందే అని ప్రజలు దృఢ అభిప్రాయానికి వస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని పెంచి పోషిస్తున్న యంత్రాంగాలు, ఆహార సరుకుల కల్తీల లీలలు, నాణ్యతకు తిలోదకాలిస్తూ ప్రాజెక్టుల నిర్మాణాలు, పట్టపగలే లంచాలు తీసుకుంటున్న ప్రబుద్ధులు మన ముందు కాలరెగిరేస్తూ కార్లల్లో షికార్లు కొడుతున్నారు. మనిషిలో నైతికతకు గండి పడితే అవినీతి వరదలు ప్రవహిస్తాయని తెలుసుకోవాలి. అవినీతి చెదలుకు అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ప్రభుత్వం విజిలెన్స్ లేదా అప్రమత్తత విభాగాలను ఎన్ని ఏర్పాటు చేసినా ఆయా శాఖల స్వయం ప్రతిష్ఠకి భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ప్రబుద్ధుల్లో చిత్తశుద్ధి లోపించి అనవసర స్వార్థ పూరిత జోక్యంతో మూడు పువ్వులు ఆరుకాయలుగా అక్రమార్కులు వర్ధిల్లడం విచారకరం.

భారత కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థల్లో పని తీరును మెరుగు పరచడం, పారదర్శకత పెంచడం, కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు నిర్వహించడం, పిర్యాదుల విభాగాలను బలోపేతం చేయడం, ఆరోపణలు గుప్పుమన్నపుడు వెంటనే నిష్పాక్షిక విచారణ జరపడం, విజిలెన్స్ విషయంలో అత్యాధునిక డిజిటల్ సదుపాయాలను వినియోగించుకోవడం లాంటి లక్ష్యాలతో ప్రతి ఏట 27 అక్టోబర్ నుండి 02 నవంబర్ వరకు "విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు లేదా విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్"ను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం పూర్తి ఏర్పాట్లు చేసింది. ఈ వారోత్సవాల్లో భాగంగా దేశ సమగ్రతను కాపాడడం, అవినీతి నిర్మూలన, బంధు ప్రీతి చూపడం, పక్షపాతాన్ని పెంచి పోషించడం, లంచం ఇవ్వడమా కాదు లంచాన్ని తీసుకోవడం కూడా నేరమని అవగాహన పర్చడం కొనసాగుతున్నది. నవ భారతదేశాన్ని నిర్మించడానికి మన జీవితాల్లో నైతిక విలువలను పెంపొందించడం, ప్రోత్సహించడం అత్యవసరమని అవగాహన కల్పించడం కొనసాగుతున్నది. "విజిలెన్స్: మన సమిష్టి బాధ్యత (విజిలెన్స్: అవర్ షేర్డ్ రెస్పాన్సిబులిటీ)" అనే థీమ్‌ను తీసుకొని ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నది. భారత రత్న సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ జన్మదినాన్ని (31 అక్టోబర్) పురస్కరించుకొని ప్రతి ఏట విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రతి 'భారతీయుడు' అప్రమత్తంగా ఉండాలని, ఎల్లవేళల నిజాయితీ/చిత్తశుద్ధి అత్యున్నత ప్రమాణాల్లో ఉండాలని, అవినీతి రహిత సమాజ స్థాపనకు ప్రతినబూనాలని ప్రజలను కోరుతున్నారు. "సంతానం కమిటీ" సిఫార్సుల ఆధారంగా దేశ సమగ్రత కాపాడడం, పారదర్శకత పెంచడం, జవాబుదారీతనాన్ని అమలు చేయడం, అవినీతి నిర్మూలన లాంటి ధ్యేయాలతో 1964లో భారత ప్రభుత్వం 'సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ లేదా సివిసీ' అనబడే అత్యున్నత ప్రభుత్వ సంస్థను ఏర్పాటు చేసింది. విజిలెన్స్ కార్యకలాపాల్లో సున్నితమైన ప్రాంతాల్లో సిబ్బంది పర్యవేక్షణ, పిర్యాదుల విచారణ, దుష్ప్రవర్తనలకు ఆస్కారం లేకుండా విధుల నిర్వహణకు సలహాలు ఇవ్వడం, కాంట్రాక్టుల పర్యవేక్షణ/ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం లాంటి ప్రధాన విధులతో సివిసీ, ఇతర విజిలెన్స్ శాఖలు పని చేస్తున్నాయి. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా విద్యాలయాల్లో నైతిక ప్రవర్తన ప్రాధాన్య అంశాలను తీసుకొని పలు పోటీలను నిర్వహించడం, విజిలెన్స్ విభాగాలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, నైతిక ప్రవర్తన ప్రదర్శించిన సిబ్బందిని సన్మానించడం, విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞను సామూహికంగా చేయించడం, దేశ శ్రేయస్సు కోరి నీతి నిజాయితీలను పెంచి పోషించడం లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. రాజకీయ నాయకుల్లో నైతిక ప్రవర్తన పెరిగితే ప్రభుత్వ శాఖల్లో కూడా అవినీతి తగ్గుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నేడు మెజారిటీ ఎంఎల్‌ఎ, ఎంపీలు అవినీతి ఆరోపణల అభియోగాలను ఎదుర్కొంటున్నారు. దీపావళి పర్వదిన వేళల్లో మన జీవితాల్లో వెలుగులు ప్రసరించడానికి నైతిక సమాజ స్థాపన జరగాలని, ప్రతి ఒక్కరు అసలుసిసలైన 'భారతీయుడు' కావాలని, అవినీతి రహిత భారత కలలను సాకారం చేయడానికి అందరం చేయి చేయి కలిపి అవినీతి అనకొండలను ఆమెడ దూరం తరిమేద్దాం, నీతి నిజాయితీ వర్ధిల్లే సమాజ స్థాపనకు కృషి చేద్దాం.

# తెలుగువారికి బృహత్సంహితలు



పానుగంటి ప్రతిభ అనన్యం. ప్రజ్ఞ బహుముఖీనం, నాటక కర్తగా, వ్యాసరచయితగా ఆయన పేరు సుస్థిరం. ప్రక్రియ ఏదైనా ఆయన రచనలకు హాస్యం ఆలంబనం. పదాలు గుప్పించడంలోను, ఒకమాటకు పది మాటలు వాడి వ్యంగ్యాన్ని, వర్ణనను, హాస్యాన్ని రంగరించడంలోను ఆయనకు ఆయనే సాటి. సాక్షి వ్యాసాల శైలి వరద గోదావరిలాగా ఝరీవేగంతో పరుగులెత్తేది. కొందరు ఆయనను "ఆంధ్రా అడిసన్" అంటారు. మరికొందరు ఆయనను "ఆంధ్రా షేక్స్పియర్" అంటారు. గ్రాంథిక భాషలో సామాజిక రుగ్మతలను ఎండగడుతూ ఆయన రాసిన సాక్షి వ్యాసాలు తెలుగు సాహితీ వినీలాకాశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నాయి. ఆయన రాసిన నాటకాలు కూడా ఆనాటి సాహితీ అభిమానుల ఆదరణను పొందాయి. " పానుగంటి సాక్షి వ్యాసాలు చదవడం మాననంటి.. ఎంచేతనంటే వాటిలో పేను లాంటి భావానికాయన ఏను గంటి రూపాన్నియ్యడం నేనుగంటి" అని శ్రీశ్రీ సైతం కొనియాడిన మేటి సాహితీ శిఖరం పానుగంటి. పానుగంటి లక్ష్మీ నరసింహారావు తెలుగు సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి అనేక అమూల్యా భరణాలు అందించిన నరసింహా రావును పాఠక లోకం 'కవిశేఖరుడ'నీ, 'అభినవ కాళి దాసు' అనీ బిరుదులతో అభినందించింది. నవంబరు 2, 1865వ తేదీన రాజమహేంద్రవరం తాలూకా సీతానగరంలో రత్నమాంబ, వెంకట రమణయ్య దంపతులకు జన్మించారు. 1884లో మెట్రిక్యులేషన్, 1886లో ఇంటర్, 1888లో బి.ఎ. పరీక్షలలో ఉత్తీర్ణు లైనారు. పెద్దాపురం హైస్కూలులో ఉపాధ్యాయుడిగా చేరిన పాను గంటి, ఆ రోజుల నుండే తన రచనా వ్యాసంగాన్ని ప్రారంభించారు. అయితే ఉపాధ్యాయుడిగా తన సంపాదన చాలక పోవడంతో తొలుత లక్ష్మీనరసాపురం సంస్థానంలో దివానుగా చేరారు. ఆ తర్వాత ఉర్లాం, అనెగొంది, పిఠాపురం మొదలైన సంస్థానాల్లో కూడా పనిచేశారు. ఆయన లక్ష్మీ పురం జమిందారిణి రావు చెల్లయమ్మ గారి దివానుగా చేరారు. ఆరు సంవత్సరాల తర్వాత అభిప్రాయ భేదాల మూలంగా ఉద్యోగం మాని వేశారు. తరువాత ఉర్లాము సంస్థానం లోను, బళ్ళారి జిల్లాలోని ఆనెగొంది సంస్థానంలోను దివానుగా కొంత కాలం పనిచేశారు. పిఠాపురం మహారాజా శ్రీ సూర్యారావు బహదూరు పానుగంటి రచనల గురించి వినగా, రాజాకు మైనారిటీ తీరగా రాజ్యాధికారం చేపట్టిన తర్వాత పంతులు గారిని 1915–16 మధ్య 'నాటక కవి'గా తమ ఆస్థానంలో నియమించారు. ఆయన కోరికపై అనేక నాటకాలు వ్రాసారు. వాటి నన్నింటిని మహా రాజుగారే అచ్చు వేయించారు. పానుగంటి వారి రచనలల్లో ప్రముఖ మైనవి సాక్షి వ్యాసాలు. సువర్ణముఖి, ఆంధ్రపత్రిక లలో 1913 నుండి 1933 మధ్యకాలంలో ప్రచురించ బడ్డాయి. వ్యాసాలన్నీ అచ్చమైన గ్రాంథిక భాషలో ఉన్నా, వ్యవహారానికి దగ్గరగా ఉండే శైలితో రాయడం రచయిత ప్రత్యేకత. వినోద ప్రధానశైలిలో రాస్తూ.. ఆనాటి సామాజిక రుగ్మతలను ఎండ గట్టడం ఈ వ్యాసాల ప్రధాన ఉద్దేశం. 1711 - 12 లో స్పెక్టేటర్ అనే ఆంగ్ల పత్రికలో జోసెఫ్ అడ్డిసన్, రిచర్డ్ స్టీల్ వ్రాసిన స్పెక్టేటర్ పేపర్స్ వ్యాసాలతో ప్రేరణ పొందిన పానుగంటి ఈ వ్యాసాలను రాశారంటారు. ఈ వ్యాసాలలో కాలాచార్యుడు, జంఘాల శాస్త్రి, వాణీదాసు, బొర్రయ్య శెట్టి అనే పాత్రల ద్వారా సామాజిక విషయాలపై చర్చలను పెడతారు రచయిత. వారి సంభాషణల ద్వారా పాఠకుడికి అందాల్సిన సందేశాన్ని అందిస్తారు. "సాక్షి వ్యాసాలు" పుస్తకంగా వచ్చాక, అనతికాలం లోనే పానుగంటి వారి పేరు ఆంధ్రదేశంలో మారుమ్రోగి పోయింది. ఆ వ్యాసాలు విశేష పాఠకాదరణ పొందాయి. సాక్షి వ్యాసాల రాసిన తర్వాత పిఠాపురం జమీందరు ప్రేరణతో ఇంకా అనేక రచనలు చేశారు పానుగంటి. సారంగ ధర చరిత్ర, వృద్ధ వివాహము, రాధాకృష్ణ, నర్మదా పురుకుత్సీయము, సరస్వతి, దుష్టప్రధాని, ఆనందనాథ, కల్యాణ రాఘవము, కంఠాభరణము, విజయ రాఘవము, కోకిల, విప్రనారాయణ చరిత్ర, బుద్ధ బోధసుధ, వీరమతి, పూర్ణిమ అందులో ప్రముఖమైనవి. ఆయన రాసిన నాటకాలే పానుగంటి వారి అభినవ కాళిదాసు బిరుదును పొందేలా చేశాయి. తన రచనల వలన తొలినాళ్లలో ఆయన విశేషంగా ధనమార్జించినా, అవసాన దశలో పేదరికానికి, ఋణబాధకు గురవడం గమనార్హం. సంస్థానం అందించే గౌరవ వేతనంపైనే ఆయన ఆధారపడాల్సి వచ్చింది. "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును" అని తన చివరిదశలో ఆ మహా రచయిత వాపోయాడంటేనే అతని పరిస్థితి అప్పుడు ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. ఆ తర్వాత అనారోగ్యం కూడా అతన్ని బాగా కుంగదీసింది. తెలుగు పాఠకులపై చెరగని ముద్ర వేసిన సాక్షి వ్యాసాలను ఆ రోజుల్లో కుర్రకారుతో సహా ఎందరో ఎంతో ఆసక్తిగా చదివేవారు. ఆ రోజుల్లో అవి కలిగించిన సంచలనం అంతా యింతా కాదు. "జంఘాలశాస్త్రి" అనే పాత్ర ముఖతః పానుగంటి వారు సమకాలిక సాంఘిక దురాచారాల మీద, మూఢ విశ్వాసాల మీద పదునైన విమర్శలు చేసేవారు అని నండూరి రామమోహనరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మృదుమధుర నవార్థభాసుర వచనరచనా విశారదులైన" మహాకవి ఆధునిక కాలమున ఎవరు అని ప్రశ్నించినచో నా ప్రత్యుత్తరము "పానుగంటి లక్ష్మీనరసింహారావు"గారని. .. నిబ్బరమైన పానుగంటి వచనమున కబ్బురపడని గద్యప్రేమికు లుండరని, నాటకములలో కన్యాశుల్కము ఎట్టిదో గద్య రచనములలో సాక్షి అటువంటిదని మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి పేర్కొన్నారు. ఆయన తెలుగు సాహితీ లోకాన్ని విడిచి తిరిగి రాని లోకాలకు పానుగంటి వారు వెళ్లినా, సాక్షి వ్యాసాలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా ఉండి పోయాయి. ఇప్పటికీ తెలుగు విద్యార్థుల పాఠ్యాంశాలలో ఈ వ్యాసాలను ప్రచురించడం ఆయనకు దక్కిన గొప్ప గౌరవమే. సుమారు ఇరవై సంవత్సరాలు ఆయన జీవితం సుఖంగా జరిగింది. ఆ రోజుల్లో దివాణం తరువాత వ్యయానికి వీరి గృహమే అనేవారు. ఆధునిక శ్రీనాధునిగా జీవించారు. ఉద్యోగాల వలన, రచనల వలన విశేషంగా డబ్బు గడించినా దానిని నిలువ చేయడంలో శ్రద్ధ కనపరచ లేదు. ఆధునిక శ్రీనాధుని వలెనే అనుభవించి నన్నాళ్ళూ బాగా అనుభవించి, తుది రోజులలో పేదరికానికి ఋణ బాధకు లోనయ్యారు. మహారాజా వారు బాగా పోషించినా, పంతులుగారికి తుదిదశలో వైషమ్యాలేర్పడి, తమదగ్గర ఏనాడో చేసిన ఋణం కొరకు వారికి ఇచ్చే నూట పదహారు రూపాయల గౌరవ వేతనంలో కొంతభాగం తగ్గించ డానికి ఉత్తర్వులు జారీ చేశారు. వృద్ధాప్యంలో ఆయన అటు ఇటు తిరిగి సంపాదించ లేకపోయారు. చేతికి అందివచ్చిన కుమారులు ఉన్నా వారిని ఉద్యోగాలకు పంపలేక పోయారు. పానుగంటి కవి శేఖరుని దుస్థితి గురించి ఆయన వ్రాసిన లేఖను ఆంధ్రపత్రికలో యర్రవల్లి లక్ష్మీనారాయణ ప్రచురించాడు ... "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును". 1933 నుండి శారీరకంగా, మానసికంగా ఆయన ఆరోగ్యం చెడి పోయింది. 1935 లో పిఠాపురంలో ఉత్సవాలు నిర్వహించి పురజనులు ఘనంగా సన్మానించారు. ఈ ఉత్సవానికి చిలకమర్తి లక్ష్మీనరసింహం అధ్యక్షత వహించారు. పరిస్థితులు మారి, తీవ్ర మనస్తాపంతో ఈయన అక్టోబరు 7న, 1940లో మరణించాడు.

# రైతు రాజ్యాన్ని ప్రశ్నించే హక్కు పుట్ట మధుకు లేదు

**అగ్నిధార న్యూస్ మంథని :** కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు రాజ్యం నడుస్తుందని రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే సంకల్పంతో ముందుకు సాగుతున్న శ్రీధర్ బాబును, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు రైతులపై మొసలి కన్నీరు కార్చే పుట్ట మధుకు లేదని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్నలు అన్నారు. మంథని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుట్ట మధు శుక్రవారం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో మిల్లర్లు దళారులు కుమ్మక్కై రైతులను మోసం చేసి క్వింటాకు రెండు నుండి ఐదు కిలోల కోత విధించడంతో రైతులు నష్టపోయిన విషయాన్ని ప్రజలు గమనించారన్నారు. ప్రకృతి వైపరీత్యాలను అడ్డం పెట్టుకొని ఇష్టారాజ్యంగా మంత్రి శ్రీధర్ బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. ప్రకృతి వైపరీత్యాలను ఆపడం ఎవరి తరం కాదని ముందస్తు చర్యలలో భాగంగా ధాన్యం తడవకుండా కవర్లు మార్కెట్లో అందుబాటులో ఉంచామన్నారు. గత ప్రభుత్వంలో రైతులు వరి వేస్తే ఉరి అని మీ అధినేత కేసిఆర్ బహిరంగంగానే తెలపడం జరిగిందని, మా ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఒక గింజ కోత లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు




త్వరితగతిన డబ్బులను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం ద్వారా రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాల దృష్ట రెండు కొత్త బాయిలర్లను తీసుకోవడం జరిగింది వాటిని త్వరలోనే ట్రాన్స్ఫారం ఫీట్ చేసి వాటిని వాడుకలోకి చేసుకుంటామని వాటి ద్వారా రైతులు త్వరితగతన వడ్లను ఆరబెట్టుకొని ధాన్యాన్ని మార్కెట్ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ప్రజల ఆరోగ్య మే లక్ష్యం

**నేడు ఉచిత హెల్త్ క్యాంపును పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నేడు కల్వకుర్తి మండలంలోని ఎలికట్ట గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత హెల్త్ క్యాంపు ఎల్లికట్ట గ్రామ మరియు పరిసర గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తుంది అని క్యాంపును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని టాస్క్ సీఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎలికట్ట గ్రామంలో వన్ మెడి సంస్థ సహకారంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ రావు ని పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కరీంనగర్ జిల్లా సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు గత వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. మరణం పట్ల కల్వకుర్తి శాసనస భ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి.సురభి వెంకటేశ్వరరావు తో కలిసి వారి నివాసానికి చేరుకుని స్వగృహంలో వారి తండ్రి సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఆత్మకు శాంతి కలగాలని నివాళులు అర్పించారు. హరీష్ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి**


**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని గుడిగాని పల్లి గ్రామానికి చెందిన కడారి అంజనమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మృతురాలి సోదరుడు కడారి కృష్ణయ్య, మాజీ వార్డు సభ్యులు కవిత, రుక్మారెడ్డి, తిరుపతయ్య, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, దేవర గోపి, దేవర తిరుపతి, దేవర రాములు, మాధవులు, దేవర ఆంజనేయులు, తుప్పల ఆంజనేయులు, కావలి చిన్నయ్య తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి దిశగా ఖానాపూర్ గ్రామం

**- మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ఖానాపూర్ అభివృద్ధి**

**- సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**అగ్నిధార న్యూస్ మంథని :** ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతోనే ఖానాపూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం ఖానాపూర్ గ్రామ పంచాయతి కార్యాలయ భవన నిర్మాణానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతి భవన నిర్మాణానికి రూ. 20లక్షలు మంజూరయ్యాయన్నారు. ఎల్ మడుగును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంలో భాగంగా ఖానాపూర్ పిడబ్ల్యు రోడ్ నుంచి రుద్ర పాదాల వరకు రూ. 7కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. భూమి పూజ కార్యక్రమానికి వచ్చిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ను మాజీ ఎంపిపి నారమల్ల లక్ష్మి రాజం,



తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే నారమల్ల లక్ష్మి రాజం ను నాయకులు, గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు సేమంతుల ఓదెలు, దొరగొర్ల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు తోట సుధాకర్, నాయకులు బాస అశోక్, మంథని సమ్మయ్య, పెగడ రాజు, మాదర వెంకటేష్, రంగు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

**రాధాకృష్ణ చారిటబుల్ 10,000 ఆర్థిక సహాయం**

**మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మాదాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ ఎల్లమ్మ శుక్రవారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎల్లమ్మ మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తదుపరి ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఎక్కువ పల్లి బి ఆర్ ఎస్ నాయకులు 5000 అందించారు అలాగే కడ్తాల్ మండల



కేంద్రానికి బీఆర్ఎస్ నాయకులు పోతుగళ్ళ మహేష్ శుక్రవారం హార్ట్ ఎటాక్ తో మరణించారు. మహేష్ కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో, పిఎసిఎస్ డైరెక్టర్ వీరయ్య సేవ్య నాయక్ వెంకటయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ సర్పంచ్ వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్ ముత్యాలు నాయకులు బిక్షపతి పాండు మహేష్ కిష్టయ్య రాకేష్ రాజేష్ నవీన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి కోస కదిలిన సైన్యం

**చిన్నంబావి మండల పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సైన్యం**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ**

**అగ్ని దార న్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండల పరిధి లోని బెక్కెం పెద్ద బిల్కు గ్రామం నుండి చిన్నంబావి మండల ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ అధ్యక్షతన గ్రామ అధ్యక్షుడు నేరడి సహదేవుడు ఆధ్వర్యంలో హైదరాబాద్ కు మాదిగల ఆత్మగౌరవ సంఘీభావ సభకు బయలుదేరడం జరిగింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి సిజెఐ బిఆర్ గవాయి పై జరిగిన దాడికి నిరసనంగా పద్మ విభూషణ్ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు బయలుదేరడం జరిగింది. ఆది జాంబవుడి వారసుడు, మాదిగ జాతి ముద్దుబిడ్డ, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఏబిసిడి వర్గీకరణ సాధించిన ధీరుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నేటితరం అభినవ అంబేద్కర్ డు, ఆరోగ్యశ్రీ పథకాన్ని సాధించిన సామాజిక నేత, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు వనపర్తి జిల్లా చిన్నంబావి మండల అధ్యక్షులు దేవుని రమేష్ మాదిగ అధ్యక్షతన బేక్కం పెద్ద బిల్క్ గ్రామం నుండి గ్రామ దండోరా అధ్యక్షులు నేరడు సహదేవుడు ఆధ్వర్యంలో గ్రామ మాజీ అధ్యక్షులు నేరడి శ్యాము, రాంబాబు నేరడి, రాముడు, నాయకులు సుప్రీం కోర్టు న్యాయమూర్తి సీజెఐ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన తెలుపడానికి కదిలినా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ దండోర సైన్యం చలో



హైదరాబాద్ పిలుపు మేరకు బయలుదేరి నిరసనలో పాల్గొనే తమ వంతు సంఘీభావం తెలపడానికి బయలుదేరి ఇందిర పార్క్ నుండి బారీ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

**ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం లోని చీపునుంతల గ్రామంలో గుమ్మడి నరసింహ గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతు మరణించడం జరిగింది విషయం స్థానిక స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ, 3,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎర్ర నరోత్తమ్ రెడ్డి, ఎర్ర జనార్దన్ రెడ్డి, మండ్ల వెంకటయ్య,బత్తుల బాలకుమార్ గౌడ్, నాయకులు, గుమ్మడి రాజు బ్రహ్మ చారి, గోసికె గిరి, గోసికె మధు, గొస్కె మల్లేష్ గుమ్మడి చెన్న కేశవులు మల్తుంకర్ నగేష్,పిరికిరాల కృష్ణ ,వంకురి శ్రీరామ్, గుమ్మడి రామకృష్ణ, గొల్ల రాజు,బత్తుల బాలకృష్ణ, గోసికే శ్రీను, ఉదరి పర్వతాలు, బందరు రాములు, పిరికిరాల శిలారి తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ కు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం


**సింగల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**హైదరాబాదులోని జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నీ భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయనకు మద్దతుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచన మేరకు కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాడుగుల సింగల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో, కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామానికి చెందిన గుమ్మడి నర్సిహ్మ సామెలు తండ్రి రామయ్య అనారోగ్యం తో బాధపడుతూ మరణించడం జరిగింది.విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న పార్టీ మండల అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు గ్రామ మాజీ సర్పంచ్ రఘుపతి, కృష్ణయ్య, రామకిష్టయ్య, జంగయ్య, పెంటయ్య, గోపాల్, చెన్నయ్య, మల్లయ్య, చెన్నకేశవులు, మహేష్, పోషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ నీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

**కాంగ్రెస్ నాయకులతో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాదులోనీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉప ఎన్నికల్లో భాగంగా కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బోర బండ పోలింగ్ బూత్ 228 ప్రచారంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు టిఫిన్ సెంటర్ దగ్గర పూరి దోశ చేస్తూ మరియు టీ పాయింట్ దగ్గర ప్రజలకు టీపోస్తూ ఓటర్లను ఆకట్టుకున్నారు. కాలనీలో ప్రచారం నిర్వహిస్తూ నవీన్ యాదవ్ నీ భారీ మెజార్టీ తో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గుమ్మ కొండా రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ, నరసింహ,మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు,మాజీ సర్పంచ్ శ్రీరాములు,మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రీలింగ్ లో ఇరుక్కున్న బాలుడి తల

**సురక్షితంగా కాపాడిన పోలీసులు.**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండిడ్:** మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండలం జానంపల్లి స్టేజి సమీపంలో నేషనల్ హైవే 167 ఎన్ రీలింగ్ లో తల ఇరుక్కొని ప్రమాదంలో చిక్కుకున్న బాలుడిని పై పోలీసులు చాకచక్యంగా స్పందించారు వెన్నచేడు గ్రామానికి చెందిన చల్లా నరసింహులు కుమారుడు శ్రీవర్ధన్ (4) ఆడుకుంటూ రీలింగ్లో తల ఇరుకోవడంతో తల్లిదండ్రులు కుటుంబ



సభ్యులు భయాందోళనకు గురయ్యారు రీలింగ్ కట్ చేయడానికి కటింగ్ మిషన్ తెప్పించినప్పటికీ, అప్పటికే డయల్ 100 కు సమాచారం ఇవ్వగా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్న కానిస్టేబుళ్లు నజీర్, ఆనంద్, రీలింగుని ఒంపి బాలుని సురక్షితంగా బయటికి తీశారు ప్రయాణికులు గ్రామస్తులు తల్లిదండ్రులు పోలీసులను కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ ప్రవేశం, మొబైల్ ధ్వంసం ముగ్గురిపై కేసు

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**మహమ్మదాబాద్ గ్రామస్తులైన గొల్ల సువర్ణ భర్త వెంకటరాములకు కేటాయించిన స్థలంలో భూమి పూజ జరుగుతుండగా ముగ్గురు వ్యక్తులు అకస్మాత్తుగా అక్కడికి చేరుకుని కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. స్థలం తమదేనని వాదిస్తూ వారు ప్రాంగణంలోకి అక్రమంగా ప్రవేశించడమే కాదు, సువర్ణ కుటుంబ సభ్యులపై దుర్భాషలాడి బెదిరించినట్లు వెల్లడైంది. అంతేకాక మొబైల్ ఫోను ధ్వంసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు గుర్రం రాజేశ్వర్, కొమిరె దస్తయ్య, దిడ్డికాడి నరేష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## దేశీయంగా నియామకాలు ప్రారంభించిన స్టార్‌లింక్




ప్రపంచ బిలియనీర్ ఎలన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థ స్టార్‌లింక్ త్వరలో దేశీయంగా కార్యకలా పాలు ప్రారంభించనున్న సంగతి తెలిసిందే.ఇప్పటికే ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు పొందిన కంపెనీ, తాజాగా మొదటి దశ నియామ కాలను ప్రారంభించింది. ఇది దేశ శాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్‌లో కంపెనీ ప్రవేశానికి ఒక ప్రధాన అడుగు కానుంది. త్వరలో కమర్షియల్‌గా సేవలు ప్రారంభించేందుకు సిద్ధమవుతూ, బెంగళూరు కేంద్రంగా పనిచేయడానికి ఈ నియామకాలను చేపట్టింది. తొలుత తక్కువ లేటెన్సీ ఉన్న బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని స్టార్‌లింక్ భావిస్తోంది. అందులో భాగంగా ఫైనాన్స్, అకౌంటింగ్ ఉద్యోగాలపై దృష్టి సారించింది. అకౌంటింగ్ మేనేజర్, పేమెంట్ మేనేజర్, ట్యాక్స్ మేనేజర్, సీనియర్ ట్రెజరీ అసిస్ట్ వంటి పాత్రల కోసం నియామకాలు జరుగుతాయని కంపెనీ తెలిపింది. కాగా, వచ్చే ఏడాది ప్రారంభం నాటికి స్టార్‌లింక్ దేశీయంగా శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించే అవకాశం ఉంది. ఎర్త్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నుంచి కీలక అనుమతుల కోసం ఎదురుచూస్తోంది. మరోవైపు, ఎలన్ మస్క్‌కు చెందిన ఈవీ బ్రాండ్ టెస్లాకు సంబంధించి కూడా నియామకాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే దేశీయంగా కంపెనీ మోడల్ వై కారును విడుదల చేసిన తర్వాత, కొత్తగా 34 మంది ఉద్యోగుల కోసం ప్రకటన జారీ చేసింది. సప్లై చెయిన్, ఇంజనీరింగ్, ఐటీ, కస్టమర్ సపోర్ట్, సేల్స్, ఏఐ, రోబోటిక్స్, ఛార్జింగ్, హెచ్ఆర్, వెహికల్ సర్వీస్ లాంటి పలు విభాగాల్లో ఈ నియామకాలు ఉండనున్నాయి.

## విదేశీ మారకం నిల్వల్లో భారీ పతనం



భారతదేశ విదేశీ మారకం నిల్వల్లో భారీ తగ్గుదల చోటు చేసుకుంది. అక్టోబర్ 24తో ముగిసిన వారంలో ఏకంగా 6.9 బిలియన్ డాలర్లు తగ్గి 695.355 బిలియన్లకు చేరు కున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తెలిపింది.ఇది ఇంతక్రితం వారంలో నమోదైన 702.28 బిలియన్లతో పోల్చితే తగ్గుదలను సూచిస్తుందని వెల్లడించింది. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగం అయినా విదేశీ కరెన్సీ ఆస్తులు సమీక్షా వారంలో 3.862 బిలియన్ డాలర్లు తగ్గి 566.548 బిలియన్లకు పరిమితమయినట్లు ఆర్‌బిఐ తెలిపింది. ఈ ఆస్తులలో యూరో, యెన్, పౌండ్ వంటి కరెన్సీలు డాలర్‌తో పోలిస్తే విలువలో హెచ్చు తగ్గులు చెందడం ఈ తగ్గుదలకు కారణం. ఇటీవల డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడంతో ఈ విలువ తగ్గింది. అదే సమయంలో బంగారం నిల్వలు 3.01 బిలియన్లు తగ్గి 105.536 బిలియన్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డిఆర్) 58 మిలియన్లు తగ్గి 18.664 బిలియన్ డాలర్లకు తగ్గాయని వెల్లడించింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో భారతదేశ నిల్వలు 6 మిలియన్ డాలర్లు పెరిగి 4.608 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. భారత విదేశీ మారకం నిల్వలు తగ్గితే ప్రధానంగా రూపాయిపై ఒత్తిడి పెరగనుంది.

# భారత్ ఆశలన్నీ రిషబ్ పంత్ పైనే..



బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్ వేదికగా సౌతాఫ్రికా-ఎ, భారత్-ఎ మధ్య జరుగుతున్న తొలి అనాధికారిక టెస్టు రసవత్తరంగా మారింది. 275 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు పోరాడుతోంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇండియా-ఎ టీమ్ 4 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. చివరి రోజు ఆటలో భారత్ విజయానికి ఇంకా 156 పరుగులు కావాలి. క్రీజులో కెప్టెన్ రిషబ్ పంత్(64), ఆయూష్ బదోని(0) ఉన్నారు. మొదటి ఇన్నింగ్స్‌లో పంత్ నిరాశపరిచినప్పటికీ (17 పరుగులు).. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం అద్భుతమైన నాక్ ఆడుతున్నాడు. భారత్ ఆశలన్నీ పంత్ పైనే ఉన్నాయి. పంత్‌తో పాటు బదోని కూడా రాణించాల్సిన అవసరముంది. వీరిద్దరూ ఔటైతే తర్వాత చెప్పుకోదగ్గ బ్యాటర్లు ఎవరూ లేరు. 30/0 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన సౌతాఫ్రికా-ఎ టీమ్.. అదనంగా 169 పరుగులు చేసి ఆలౌటైంది. ఆఫ్ స్పిన్నర్ తనుశ్ కొటియాన్ (%ఖుఅబంష్ట్ర ఖశ్రీఖుఅ%) మరోసారి నాలుగు వికెట్లతో సఫారీల పతనాన్ని శాసించగా.. అన్షుల్ కాంబోజ్ మూడు, గుర్నూర్ బ్రార్ రెండు వికెట్లు సాధించారు. సౌతాఫ్రికా బ్యాటర్లలో లెసెగో సెనోక్వానే (37), జుబేర్ హంజా (37) రాణించారు.

# దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ. 50,000 ఇవ్వాలి: రమేష్



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** మెంథా తుఫాన్ వర్షానికి జిల్లాలో దెబ్బతిన్న వరి పత్తి తదితర పంటలకు ఎకరానికి రూ. 50,000 నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి జే రమేష్ డిమాండ్ చేశారు. వనపర్తి మండలం నర్సింగాయిపల్లి, గోపాల్పేట మండలం తాడిపర్తి గోపాల్పేట పోలికే పాడు లలో దెబ్బతిన్న పంటలను స్థానిక నేతలతో కలిసి పరిశీలించిన అనంతరం పోలికపాడులో మాట్లాడారు. వర్షానికి జిల్లాలో వేలాది ఎకరాల్లో వరి పంట నేలకు ఒరిగి నీళ్లలో పడ్డాయని, పక్వానికి వచ్చిన ఒడ్లు మొలకెత్తి, పక్వం కాని వడ్లు తాలు పోయి రైతుల నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఎకరానికి రూ. 40 వేల దాకా పెట్టుబడి పెట్టి 6 కాలం పనిచేశారన్నారు. పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం రైతుల ఆశలను చిదిమేసిందన్నారు. రెవెన్యూ వ్యవసాయ అధికారులు గ్రామాలలో పర్యటించి ప్రతి రైతు పంట నష్టాన్ని స్పష్టంగా లెక్కించాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్లో ముందుగా నాటిన చేలు కోస్తున్నారని, కొందరు నూర్పిడులు కూడా చేశారని,కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో ధాన్యం ఎక్కడ పోసుకోవాలోఅర్థం కాక రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. గోపాల్పేట కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం పోసారని కొనుగోలు ప్రారంభించకపోవడంతో మళ్లీ వర్షానికి తడుస్తుందని ఆందోళన చెందుతున్నారన్నారు. తాడిపర్తి లో కేంద్రం తెరవక రైతులు ఇండ్ల ముందే ధాన్యం పోసుకొని ఆరబెడుతున్నారన్నారు. చాలా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలకు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని,పోలికే పాడు కేతేపల్లితో పాటు చాలా గ్రామాల్లో కొనుగోలుకు దాన్యం పోసేందుకు స్థలాలు లేవన్నారు.ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలకు శాశ్వత స్థలాలను కేటాయించాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా గత రబీలో సేకరించిన సన్నధాన్యానికి క్వింటాల్ రూ. 500 బోనస్ చెల్లించలేదని, వెంటనే చెల్లించాలన్నారు. ఆలస్యంతో ప్రభుత్వం బోనస్ ఎగవేస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారన్నారు. ఖరీఫ్లో సేకరించే ధాన్యానికి కనీస మద్దతు డబ్బుతోపాటు, బోనస్ రూ. 500 కూడా కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకుంటే సిపిఐ ఆధ్వర్యంలో బాధితులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. గోపాల్పేట మండల కార్యదర్శి మంకలి శాంతన్న రైతులు పాల్గొన్నారు.

# రాజీ మార్గంతో క్రిమినల్ కేసుల పరిష్కారం

నవంబర్ 15న స్పెషల్ లోక్ అదాలత్
రాజీకి న్యాయ సేవాధికార సంస్థ సంప్రదించాలి.
3 సంవత్సరాల లోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు రాజీ చేయవచ్చు.
స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణ.
పత్రికా సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత.




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, నవంబర్-01:-** నవంబర్ 15న స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని రాజీ చేసుకోవాలను కునే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. శనివారం రంగంపల్లి లోని జిల్లా కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి తో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత మాట్లాడుతూ..**

లీగల్ సర్వీస్ అథారిటీ తరఫున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్ ,సివిల్ కేసులకు లోక్ అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు.ఇంటి గోడవలు, భూమి తగాదాలు యాక్సిడెంట్ కేసులు భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు.ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. 3 సంవత్సరాలలోపు శిక్షపడే క్రిమినల్ కేసులు కూడా లోక్ అదాలత్ లో రాజీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఇందులో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని తెలిపారు. లోక్ అదాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న నంది మేడారం సుల్తానాబాద్, పెద్దపల్లి, మంథని, రామగుండం కోర్టులలో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు దీనిని వినియోగించుకుని కేసులు రాజీ చేసుకోవాలని ఆమె కోరారు. లోక్ అదాలత్ లోనె కాకుండా కోర్టు సమయాలలో న్యాయ సేవాధికారి సంస్థ వద్దకు వచ్చి కేసు రాజీ చేసుకోవాలనుకుంటున్నాం అని తెలిపితే ఇరు పక్షాల వారిని పిలిచి చర్చించి రాజీ చేసేందుకు ప్రయత్నించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

ఎమ్మెస్సార్ బట్టిపై చర్యలేవి.
12 గంటలు ఘటన స్థలంలోని డెడ్ బాడీ..
ఉన్నోనికి ఓ న్యాయం..లేనోనికి ఓ న్యాయమా..?
ప్రాణం ఖరీదు 7.5 లక్షలా...
తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి...
చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం.
బాధ్యులను తప్పించే ప్రయత్నం..
పర్యవేక్షణ లోపమే మరణానికి కారణం..
ఏం పట్టనట్టుగా పోలీస్ శాఖ..!
7.5 లక్షలతో చేతులు దులుపుకున్న బట్టి యజమాని..



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి క్రైమ్** శుక్రవారం పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం రాఘవపురం గ్రామ పరిధిలోని ఎమ్మెస్సార్ ఇటుక బట్టీలో గౌరీ రెడ్డి పేట గ్రామానికి చెందిన గొర్రెల కాపరి మల్లేష్..గొర్రెలను కాస్తూ విద్యుత్ ప్రమాదంతో. మృతి చెందిన విషయం జిల్లాలో సంచలనం సృష్టించింది. విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం, ఇటుక బట్టి యజమాని నిర్లక్ష్యం. ఓ నిండు ప్రాణం గాలిలో కలిసింది.అదే విషయంపై శనివారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు గుండవేన స్వామి యాదవ్, పెద్ద కలవలలో టి ఆర్ పి కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...విద్యుత్ శాఖ అధికారుల, ఎమ్మెస్సార్ ఇటుక బట్టి యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల మల్లేశం చనిపోయాడు అన్నారు. పేదవాడి ప్రాణం ఖరీదు 7: 50 లక్షలేనా..? అని ప్రశ్నించారు. ఉదయం చనిపోయిన వ్యక్తి సాయంత్రం అయినప్పటికీ డెడ్ బాడీని పంచనామాకు ఎందుకు పంపలేదు అని పోలీసులను ప్రశ్నించారు.. ఇటుక బట్టిలో ప్రమాదం జరిగితే బట్టి యజమాని ప్రమాద స్థలికి ఎందుకు ఎందుకు రాలేదని అన్నారు. ముమ్మాటికి మల్లేశం మృతికి

**విద్యుత్ శాఖ ఇటుక బట్టి యాజమానీ నిర్లక్ష్యమే కారణమన్నారు ..?**

పోలీస్ యంత్రాంగం ఇటుకబట్టి యజమానులపై ఎందుకు కేసు నమోదు చేయలేదు అన్నారు.. కుటుంబ సభ్యుల రోదనలతో చనిపోయిన శవం వద్ద కాపు కాయాల్సిన దుస్థితికి కారణం మధ్యవర్తులు అన్నారు. ఇటికబట్టి యజమానులతో కుమ్మక్కై కుటుంబ సభ్యులను కేసు చేయకుండా చేశారేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నానన్నారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా తగిన సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పత్రిక సమావేశంలో ఆయనతోపాటు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కాసిపేట ఉదయ్‌కుమార్ , రామగుండం ఇంచార్జి బొప్పు జస్వా నాయకులు బూపెల్లి ప్రసాద్ పోల్దాసరి రాజయ్య నర్ల శ్రీనివాస్ తధితరులు. పాల్గొన్నారు..

## కదిలిన మంద కృష్ణ సైన్యం

**చిన్నంబావి మండల పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సైన్యం.**



**అగ్నిదారన్యూస్ చిన్నంబావి మండలం** చిన్నంబావి మండల పరిధి లోని కొప్పునూరు గ్రామం నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తి సిజెఐ బిఆర్ గవాయి పై జరిగిన దాడికి నిరసనంగా పద్మ విభూషణ్ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు అధిక సంఖ్యలో బయలుదేరడం జరిగింది. ఆది జాంబవుడి వారసుడు, మాదిగ జాతి ముద్దుబిడ్డ, ఏబిసిడి వర్గీకరణ సాధించిన ధీరుడు, అవిశ్రాంత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నేటితరం అభినవ అంబేద్కర్ డు, ఆరోగ్యశ్రీ పథకాన్ని సాధించిన సామాజిక నేత, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామం నుండి గ్రామ దండోరా అధ్యక్షుడు తగరం బోరింగ్ గోపాలకృష్ణ అధ్యక్షతన సుప్రీం కోర్టు న్యాయమూర్తి సీజెఐ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన తెలుపడానికి కదిలినా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ దండోరా సైన్యం దండో రా సీనియర్ నాయకులు తగరం ఆటో కురుమ య్య తగరం మైబుసి, తగరం వకీల్ బాలకృష్ణ య్య, గ్రామ దండోరా మాజీ అధ్యక్షులు తగరం నాగరాజు, తగరం హిట్లర్ నరసింహ, వడ్డేమాన్ శాలయ్య, తగరం ఉగ్ర నరసింహ, వడ్డేమాన్ వెంకటేష్, వడ్డేమాన్ విష్ణు వర్మ కత్తి జానీ, వడ్డేమాన్ సురేష్, తగరం నాని, తగరం మనోజ్, చలో హైదరాబాద్ పిలుపు మేరకు బయలుదేరి నిరసనలో పాల్గొనే తమ వంతు సంఘీభావం తెలపడానికి బయలుదేరి ఇందిర పార్క్ నుండి బారీ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

# క్లెయిమ్ చేయని ఆస్తులపై అవగాహన కల్పించాలి

**ఉద్గమ్ పోర్టల్ ప్రాధాన్యత వివరించాలి:**
**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ :** దీర్ఘకాలంగా క్లెయిమ్ చేయని ఆస్తులు బ్యాంకు డిపాజిట్లు, బీమా, పీఎఫ్, మ్యూచువల్ ఫండ్స్, షేర్లు, ను క్లెయిమ్ చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి. బ్యాంకు, భీమా, ఆర్థిక సంస్థల ప్రతినిధులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో బ్యాంకు, బీమా, నియంత్రణ సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. బ్యాంకు ఖాతా ప్రారంభించేటప్పుడు అన్ని వివరాలు పూర్తిగా నింపి. నామినీ వివరాలు తప్పనిసరిగా రాయాలన్నారు. పలువురు ఉద్యోగ, ఉపాధి రీత్య వివిధ ప్రాంతాల్లో నివసించినప్పుడు వివిధ ఆర్థిక సంస్థల్లో చేసిన ఇన్వెస్ట్మెంట్లు..క్లైమ్ చేయకుండా వదిలేశారన్నారు. దీంతో వారి అడ్రస్ , కుటుంబసభ్యుల వివరాలు తెలియక ఖాతాల్లోనే సొమ్ము ఉండిపోయిందన్నారు. ఆధార్, ఫోన్ వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా క్లైమ్ చేయని ఆస్తులు రెండు లక్షల కోట్లు ఉందని.. వీటిని అర్హులైన పౌరులకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం బీటణజీఎ పోర్టల్ ను ప్రవేశపెట్టిందన్నారు. గుజరాత్ లో అక్టోబర్ 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్..మీ డబ్బు మీ హక్కు అనే నినాదంతో దీనిని ప్రారంభించారన్నారు. సంబంధిత బ్యాంకులు, సంస్థల వద్దకు వెళ్లి మీ వద్ద ఉన్న సరైన పత్రాలు సమర్పించి నగదు పొందాలని సూచించారు. డిసెంబర్ 31 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని.. గ్రామాల వారీగా స్టాళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఈ కార్యక్రమం గురించి వివరించాలని పేర్కొన్నారు. పదేళ్లు ఖాతాను వినియోగించకుండా ఉంటే టవజీట టబీనిట లోకి వెళ్తుందన్నారు. ఎవరైనా వివరాలు సమర్పిస్తేఆవజీట నుంచి యాక్టివేట్ చేసి జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని ప్రతినిధులను ఆదేశించారు. నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ. క్లీన్ చేయని డిపాజిట్లు, బీమా, పీఎఫ్ వంటి వాటపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కేవైసీ, ఫోన్ నెంబర్, అడ్రస్, అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ముందు చూపుతో ఆలోచిస్తే ఇలాంటి సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. డీజీఎం సోలంకి మాట్లాడుతూ. కలెక్టర్ చొరవతో రెండు నెలల్లో కొన్ని ఖాతాలను పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఎస్ఎల్ బీసీ చైర్మన్ శ్రీహరి మాట్లాడుతూ. క్లైమ్ చేయని ఆస్తుల ను అర్హులకు అప్పగించాలనే ఉద్దేశంతో 90 రోజుల క్యాంపెయిన్ ను జిల్లాల వారీగా ప్రారంభించినట్లు వివరించారు. మీ వద్ద ఉన్న వివరాలతో బ్రాంచ్ కి వెళ్లి తెలుసుకోవాలని సూచించారు. యూబీఐ డీజీఎం అపర్ణ రెడ్డి మాట్లాడుతూ క్లైమ్ చేయని ఖాతాదారులను కనుక్కొనేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్ మాట్లాడుతూ..నామినీ పేరు నమోదు చేయకపోవడంతోనే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పై మరింత అవగాహన పెంచాలన్నారు. ఈ సందర్భంగా ఆవరణలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. పలువురికి సెటిల్మెంట్ లెటర్లు అందజేశారు.

# ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలి

**బీఆర్ఎస్ సీనియర్ నేత,**
**మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**



**హైదరాబాద్ :** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో పార్టీ నాయకులు స్వామిగౌడ్, దేవిశ్రీప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత ఉద్యోగులకు దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ మంచి ఫిట్‌మెంట్లు ఇచ్చారని చెప్పారు. రెండు పీఆర్సీలు ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కంటే ఎక్కువ ఇస్తామంటే ఉద్యోగులు కాంగ్రెస్‌కు ఓట్లేశారని, రిటైర్డ్ ఉద్యోగులు తమ బెనిఫిట్స్ రాక నానాయాతన పడుతున్నారని అన్నారు. పదివేల మంది డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఇప్పటికే 250 మంది గుండె పగిలి చనిపోయారన్నారు. వారి మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అని వ్యాఖ్యానించారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ తెస్తామని తేలేదని విమర్శించారు. ఉద్యోగులు దాచుకున్న డబ్బును ప్రభుత్వం వాడుకుంటోందని ఆరోపించారు. ఉద్యోగులకు 44 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా పీఆర్సీ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. ఇక శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ.. రిటైర్డ్ ఉద్యోగులు అనారోగ్యం పాలైనా చికిత్స చేసుకోలేని పరిస్థితి ఉందని అన్నారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ డబ్బులు రావడం లేదని చెప్పారు. కేసీఆర్ దయామయుడిలా ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఎవరూ చేయలేని పనులు చేశారని అన్నారు. ఉద్యోగుల డిమాండ్లు నెరవేరాలంటే జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించాలని చెప్పారు. కార్పొరేషన్ మాజీ చైర్మన్ జీ దేవీప్రసాద్ మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. నెలలో మొదటి తారీఖున జీతాలిస్తున్నామన్న పేరుతో ఉద్యోగుల డిమాండ్లు వేటినీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాంట్రాక్టు ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు రావడం లేదని చెప్పారు. కేసీఆర్ హయాంలో మాత్రం ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు రావడం లేదని దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. బీసీ హాస్టల్ ప్రైవేటు బిల్డింగులకు అద్దె చెల్లించడం లేదని ఆరోపించారు. పెన్షనర్స్ చాలా ఇబ్బందుల్లో ఉన్నారని చెప్పారు. గతంలో డీఏలు ఎగ్గొట్టిన వారికి ఉద్యోగులు గుణపాఠం చెప్పారు. రేవంత్ రెడ్డికి కూడా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు తొడపాశం పెడితే ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లు జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ వైపే ఉన్నారని చెప్పారు. ఉపఎన్నిక ఉందని నిన్న భట్టి విక్రమార్క రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపునకు కొన్ని నిధులు విడుదల చేశారని విమర్శించారు. గతంలో రూ.700 కోట్లు ప్రతి నెలా కేటాయిస్తామని చెప్పి మాట తప్పారని గుర్తుచేశారు. చివరకు రవీంద్ర భారతి కార్యక్రమంలో సీఎం చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు పొందిన వారికి కూడా మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని చెప్పారు. మాటలు తప్ప చేతలు చేతగాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో ఉద్యోగసంఘాల నాయకులు భుజంగ రావు, సుమిత్రానంద్, హమీద్, వేణుగోపాల స్వామి పాల్గొన్నారు. ప్రెస్ మీట్ తర్వాత ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై బీఆర్ఎస్ రూపొందించిన కరపత్రాన్ని నేతలు విడుదల చేశారు.

# ప్రైవేట్ సేవల్లో డాక్టర్లు బిజీ బిజీ

**నిజామాబాద్ :** నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వఆస్పత్రి ఇబ్బందికి అత్యవసర చికిత్స చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రైవేట్ ఆస్పత్రికి దీటుగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే కల్పంతో ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణం చేసింది. నిత్యం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వేల సంఖ్యలో రోగులు జిల్లా నలుమూలల నుండే రా కాకుండా పరుగు రాష్ట్రాల నుండి కూడా పరుగు జిల్లాల నుండి కూడా చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతో నమ్మకంతో మెరుగైన వైద్యం కోసం రోగులు వస్తుండగా రోడ్డు ప్రమాదాలు వివిధ సంఘటనలో గాయపడిన వారూ నిత్యం వేల సంఖ్యలో వస్తూనే ఉన్నారు. వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన పెద్ద పెద్ద డాక్టర్లు నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉంటారని ఎంతో నమ్మకంతో వస్తే... ఆసుపత్రిలో మాత్రం పెద్ద డాక్టర్లు ఇలా వస్తున్నారు అలా వెళ్ళిపోతున్నారు అన్న ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా నిజామాబాద్ మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ వంటి పెద్ద పెద్ద హోదాలో పెద్ద డాక్టర్లు అని చెప్పుకుంటూ తాటికాయ అంత అక్షరాలతో బోర్డులు పెట్టుకొని ప్రతి విభాగంలో తమ వంతు కేటాయించుకున్నారు. ఒక్కరోజు కూడా వారికి కేటాయించిన పెద్ద డాక్టర్ల తమ విభాగాలలో పూర్తి సమయం కేటాయించడం లేదు. పెద్ద డాక్టర్లకు ఆ కుర్చీ కూర్చుండేందుకు తీరిక లేకుండా అవుతోంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేస్తుంటే నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రులు మాత్రం పెద్ద డాక్టర్ల పనితీరు ఇష్ట రాజ్యాంగా మారింది. మేమే పెద్ద డాక్టర్లము మాకు ఎవరు అడుగుతారని.... ప్రశ్నిస్తారు... మేము చెప్పిందే వేదం... మేము పెన్ను పెట్టకుంటే వైద్యమే జరగదు.... రోగి బంధువులు చికిత్స చేయాలని ప్రశ్నించిన.... ఎదురించిన తిక్కతిక్క మాట్లాడితే అందరు డాక్టర్లు ఆసుపత్రిలో వైద్య సేవలతో పాటు విధులు బహిష్కరించి. పోలీసులకు కంప్లైంట్ చేసి నిరసన కార్యక్రమం చేపడతామని భయాందోళన గురి చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.. నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో వైద్యులకు తిరగబడితే నిజామాబాద్ జిల్లా నే కాకుండా హైదరాబాద్లోని ఏ ఆసుపత్రిలో కూడా మీకు వైద్యం జరగకుండా చూసే దమ్ము మాకు ఉందని రోగి బంధువులకు ఘాటుగా వైద్యులు సమాధానం చెప్పడంతో రోగులు రోజు బంధువులు ఎక్కడ మాకు వైద్యం అందకుండా ఈ వైద్యులు చేస్తామని కరుకొండగా చెప్పడంతో ఏమి దిక్కుతోచక ఇక్కడ వైద్యులు చెప్పే విధంగానే సర్దుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రోగులు రోగి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. నిజానికి గతంలో ఉన్న సూపరిడెంట్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోనీ అన్ని విభాగాలకు సంబంధించిన హెచ్వోడి... ఆర్ ఎం ఓ... తోపాటు ఫిజీషియన్, సర్జన్, పీడియాట్రిక్, గైనకాలజిస్ట్, పలమాలజిస్ట్, సైకియాట్రిస్ట్, ఆర్థోపెడిక్ న్యూరాలజిస్ట్, రేడియాలజిస్ట్, పాతలోజిస్ట్ తో పాటు వివిధ విభాగాల సంబంధించిన వైద్యులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకొని ఈ విభాగాలకు సంబంధించిన రోగులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వస్తే తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రత్యేకంగా సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. కానీ నూతనంగా ప్రభుత్వ జనరల్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని ఏ ఒక్క పెద్ద పెద్ద డాక్టర్లైన ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, తమ విభాలకు సంబంధించిన గదులకు హెచ్ ఓ డి లు అని తమ పేరుతో కూడుకున్న పలకలు బ్రహ్మాండంగా బిగిస్తున్నారు. ఏ ఒక్కరోజు కూడా ఆ గదులను తెరిచి కూర్చున్న దాఖలాలు లేవు. వారానికి ఒకసారి ఇలా రావడం రిజిస్టర్లు అన్ని సంతకాలు ఒకటే రోజు చేయడం అలా వెళ్ళిపోవడం జరుగుతుందని విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అత్యవసర సమయంలో శస్త్ర చికిత్సలు, మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆసుపత్రికి వస్తే మాత్రం రోగులకు రోగి బంధువులకు నిరాశే మిగులుతుంది.. ఇదే ఆస్పత్రిలో గతంలో ప్రైవేట్ ఆస్పత్రికి దీటుగా అన్ని రకాల శస్త్ర చికిత్సలు జరిగిన దాఖలాలు ఉంటే ప్రస్తుతం మాత్రం ఇక్కడ అలాంటి ఆపరేషన్లు జరగడంలేదని,,చికితకు సంబంధించిన ఆధునిక పరికరాలు అందుబాటులో లేవని, అంతేకాకుండా ప్రత్యేక నిపుణులైన వైద్యులు నియామకం చేయలేదని, రోగి బంధువులకు సమాధానం ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. మీకు ఇలాంటి శస్త్ర చికిత్సలు జరుపుకోవాలని ఉంటే హైదరాబాద్లోని ఉస్మానియా హాస్పిటల్ గాంధీ హాస్పిటల్, లేదా నిమ్స్ హాస్పిటల్ కు వెళ్లాలని సలహాలు సూచనలు ఇస్తున్నారు. మీ దగ్గర డబ్బులు ఉంటే మాత్రం ఎలాంటి ఆలస్యం చేయకుండా ప్రైవేట్ ఆస్పత్రికి మెరుగైన వైద్యం అందాలంటే అది ఒకటే మార్గమని కరఖండుగా ప్రభుత్వ ఆసుపత్రులు వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి శస్త్రత చికిత్సలు చేయడానికి అవకాశం ఉన్నప్పటికీ ప్రత్యేక నిపుణులైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో నిజామాబాద్ మెడికల్ కళాశాలకు అనుబంధం ఉన్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్నత వైద్య శిక్షణ పొందుతున్న ఎస్సార్లు, మెడికో వైద్య విద్యార్థులు మాత్రం వారికి తోచినంత వైద్య పరిజ్ఞానంతో వైద్య చికిత్సలు అందజేస్తున్నారు. ఎవరైనా ఆవేదనతో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిడెంట్ గాని సంబంధిత అధికారులకు గాని ఫిర్యాదు చేయడానికి పోతే పట్టించుకునే నాధుడే లేడు. ఇప్పటికైనా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి సంబంధం కలిగి ఉన్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గాని, జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి తోపాటు ఎంపీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వైద్యుల పనితీరుపై దృష్టి సారించి రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అదే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.




## రాజ్యాంగ సవరణ తోనే బీసీ రిజర్వేషన్ల సమస్య కు పరిష్కారం

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం**
**రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్**

**హైదరాబాద్ :** బీసీలకు రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం కల్పించాలంటే లోక్ సభ, రాజ్యసభ ల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో పటిష్టంగా పాస్ చేసి రాష్ట్రపతి గారితో ఆమోదింపజేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేసారు. శనివారం హిమాయత్ నగర్ బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ద్వారా చేసిన చట్టాన్ని కోర్టులు ఏమిచెయ్యలేవని, అగ్రకుల పేదలకు ఇచ్చిన ఈదబ్లుఎస్ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో ఏమి పెట్టలేదు అని స్పష్టం చేశారు, రాజ్యాంగ సవరణ మాత్రమే బీసీ రిజర్వేషన్లకు శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. ఒకవేళ రాజ్యాంగం లోని 9 షెడ్యూల్డ్ లో పెట్టిన కోర్ట్ లు సమీక్ష చేస్తాం అని అనేక సందర్భాలలో వెల్లడించాయన్నారు. అంటే బీసీల రిజర్వేషన్లకు 9 వ షెడ్యూల్ కూడా రక్షణ ఇవ్వలేదు అనే విషయాన్ని తెలియజేస్తున్నది, కావున బీసీలకు రాజ్యాంగ సవరనే శరణ్యం అనే విషయం స్పష్టం అవుతుందన్నారు. పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అన్ని పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, బీసీలకు మద్దతు ఇవ్వని పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికలలో బీసీలు తగిన బుద్ధి చెపుతారు అని హెచ్చరించారు. రాహుల్ గాంధీ గారు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా అనేక సభల్లో మాట్లాడం హర్షణీయం అని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ల బిల్లు ను పార్లమెంట్ లో బీజేపీ పెట్టడానికి సుముఖంగా లేదు, కావున బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై బీసీలకు నమ్మకం లేదన్నారు. కాబట్టి కాంగ్రేస్ పార్టీ చొరవ తీసుకొని ప్రయివేటు బిల్లును పార్లమెంటులో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రతి పక్ష నేతగా బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ప్రైవేటు బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టడానికి రాహుల్ గాంధీ దగ్గరికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర నుంచి అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకు వెళ్ళాలని మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దుగ్గని శ్యామల ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గిరగాని భిక్షపతి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి, కాడబోయిన మల్లేష్ యాదవ్, బీసీమహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పులియగారి సరితా అంబాదాస్ ముదిరాజ్, తెలంగాణ బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రజిత పటేల్, గౌని రాజేష్ కుమార్, తుమ్మేటి శ్రీనివాస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

## ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల బదిలీ

**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చే సింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రా మకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఫ్లాగ్‌షిప్ అభివృద్ధి కార్యక్రమాల అమలు విభాగం ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్‌ను ప్రభు త్వం నియమించింది. ఈయన దీంతోపాటు సం క్షేమశాఖ ప్రత్యేక సిఎస్‌గా కొనసాగనున్నారు. ర వాణా శాఖ కమిషనర్‌గా కె.ఇలంబర్తిని నియమించడంతో పాటు పశుసంవర్ధకశాఖ కార్యదర్శి గా ఆయనకు అదనపు బాధ్యతలను అప్పగించా రు. గిరిజన సంక్షేమ కార్యదర్శి, కమిషనర్‌గా అ నితా రామచంద్రన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. జీఏడి పొలిటికల్ ఇన్‌చార్జ్‌గా ఇ. శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు, ఆయిల్‌ఫెడ్ ఎండి గా యాస్మిన్ భాషాకు అదనపు బాధ్యతలు, ఎస్సీ అభివృద్ధి కమిషనర్‌గా జి. జితేందర్ రెడ్డిని నియమించడంతో పాటు ఎస్సీ సహకార సంస్థ ఎండి గా అదనపు బాధ్యతలు కల్పించారు. ఇక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు ప్రత్యేక కార్యదర్శిగా సైదులుకు ఇన్‌చార్జీ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ప్రస్తుతం సిఎస్ వద్దే మెట్రో పాలిటన్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి బాధ్యతలను ఉంచుకున్నారు.

## కాంగ్రెస్ విజయం ఖాయం

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడ డివిజన్ కృష్ణ నగర్ "బీ" బ్లాక్ మరియు "సీ" బ్లాక్ లో కాంగ్రెస్ నేతలు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ –శివ సేన రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, హీరో సుమన్, అభ్యర్థి నవీన్ యాదవ్ గారు.. స్థానిక నాయకులు.. కార్యకర్తలు..తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఈ రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు..ఆరు గ్యారంటీల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, తదితర పథకాల్ని లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు.. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించాలని అభ్యర్థించారు.. మీ అందరి సహకారంతో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిచి, ఈ ప్రాంతాన్ని మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతాం.. రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, సీసీ కెమెరాలు, వైఫై జోన్లు అన్నీ అందుబాటులోకి తెస్తాం" అని హామీ ఇచ్చారు.. మాజీ ముఖ్యమంత్రి కెసీఆర్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, ఇష్టారీతిన వ్యవహరించి రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేశారని, వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించారు. అయినప్పటి అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని వెల్లడించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని, ప్రజలు మరోసారి పార్టీకి అవకాశం ఇస్తారని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు..

## ఫ్లెక్సీ , ప్రింటింగ్ యజమానులకు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్

**సిద్ధిపేట :** ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ శనివారం నాడు ఫ్లెక్సీ , ప్రింటింగ్ యజమానులకు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఫ్లెక్స్ ప్రింటింగ్ ఓనర్స్ అండ్ వర్కర్స్ కు నిబంధనలు పాటిస్తూ వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలో మెయిన్ చౌరస్తాల వద్ద మెయిన్ రోడ్డుకు వచ్చి వచ్చి పోయే వాహనాలకు ప్రయాణికులకు ఇబ్బందికరంగా పెద్దపెద్ద ఫ్లెక్సీలు పెట్టవద్దని సూచించారు. ఫ్లెక్సీలు పెద్దగా పెట్టడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు సైడ్ పొంటి వచ్చే వాహనాలు ఏర్పడక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. 10 ఫీట్స్ పై ఫ్లెక్సీలు పెట్టవద్దని సూచించారు, ఫ్లెక్సీలు ప్రభుత్వ స్థలాలలో పెట్టవద్దన్నారు, ఏదైనా ప్రోగ్రాం ఉన్నప్పుడు ఫ్లెక్సీలు పెడితే ప్రోగ్రాం పూర్తికాగానే ఫ్లెక్సీలు తీసివేయాలని సూచించారు. ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా మాత్రమే ఫ్లెక్సీలు పెట్టుకోవాలని లేదంట సిద్దిపేట పట్టణంలో ఉన్న హోల్డింగ్స్ కు ఫ్లెక్సీలు పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. మరియు షాపుల వద్ద కూడా వాహనాలను క్రమ పద్ధతిలో పెట్టుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకుంటున్న చర్యలకు సహకరించాలని వ్యాపారస్తులకు సూచించారు.

## నిజామాబాద్ జిల్లాలో కలకలం....

**నిజామాబాద్ :** నవీపేట మండలం ఫకీరాబాద్ శివారులో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఒక మహిళను దుండగులు తల, చేయి వేరుచేసి అతి కిరాతకంగా చంపివేసారువివరాల్లోకి వెళితే, దుండగులు మహిళను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. ఆమె తలను మొండెం నుంచి వేరు చేశారు. అంతేకాకుండా, ఒక చేయి, మరో చేతి వేళ్లను కూడా నరికివేశారు. మృతదేహం నగ్న స్థితిలో పడి ఉండటం చూసి స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్తో ఆధారాల కోసం గాలింపు చేపట్టారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్వయంగా ఘటనా స్థలాన్ని పరిశీలించి, దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు కేసు నమోదు చేసి, మృతురాలిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.



# ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ..

## స్టన్నింగ్‌గా శర్వానంద్ బైకర్ గ్లింప్స్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటి శర్వా 36. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి బైకర్ టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ.. ఇటీవలే టైటిల్ లుక్ కూడా విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా మేకర్స్ బైకర్ గ్లింప్స్ షేర్ చేశారు. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ కట్ చేసిన గ్లింప్స్ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. తాజాగా రిలీజ్ చేసిన గ్లింప్స్ మరోసారి మూవీ లవర్స్ కు థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నట్టు చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. శర్వా 36లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో నటిస్తుండగా.. బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.




## ‘పెద్ది’లో జాన్వీ కపూర్ పాత్ర ఇలా

అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్.. తెలుగులో చేస్తున్న రెండో సినిమా ‘పెద్ది’. రామ్ చరణ్ హీరోగా నటిస్తుండగా.. షూటింగ్ జోరుగా సాగుతోంది. ఈ నెలలో తొలి పాట రిలీజ్ చేస్తారనే టాక్ నడుస్తోంది. ఇప్పుడు ఎలాంటి ప్రకటన లేకుండా జాన్వీ కపూర్‌కి సంబంధించిన ఫస్ట్ లుక్స్ రిలీజ్ చేశారు. ఆమె పాత్ర ఎలా ఉండబోతుందో చిన్న హింట్ ఇచ్చారు. ‘దేవర’లో ఎన్టీఆర్ సరసన పల్లెటూరి అమ్మాయిలా చేసిన జాన్వీ కపూర్.. ‘పెద్ది’లోనూ దాదాపు అలాంటి రోల్ లోనే కనిపించనుంది. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్‌తో క్లారిటీ వచ్చేసింది. అచ్చియమ్మ అనేది జాన్వీ పాత్ర పేరు. చూస్తుంటే ఈమెది మైక్ సెట్టింగ్ నిర్వహించే పాత్రలా కనిపిస్తుంది. కొన్నిరోజులు ఆగితే ఈ విషయమై క్లారిటీ రావొచ్చు. ‘పెద్ది’ మూవీ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్నారు. రామ్ చరణ్, జాన్వీ కపూర్ హీరోహీరోయిన్లుగా కాగా.. ‘మీర్జాపుర్’ ఫేమ్ దివ్యేందు, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతమందిస్తున్నారు. బుచ్చిబాబు దర్శకుడు. వచ్చే మార్చి 27న మూవీని థియేటర్లలోకి తీసుకొస్తామని ప్రకటించారు. కానీ షూటింగ్స్‌లో కాస్త ఆలస్యమవుతోందనే టాక్ వినిపిస్తుంది. మరి అనుకున్న తేదీకి వస్తారా లేదంటే వాయిదా పడొచ్చా అనేది తెలియాల్సి ఉంది.

## అల్లు ఫ్యామిలీ వేడుకలో మెగా కుటుంబం సందడి




మెగా ఫ్యామిలీలో మరో శుభవార్త! యంగ్ హీరో అల్లు శిరీష్ పెళ్లి పీటలెక్కేందుకు సిద్ధమయ్యారు. తన ప్రేయసి, బిజినెస్ ఫ్యామిలీకి చెందిన నయనిక రెడ్డితో ఆయన నిశ్చితార్థం శుక్రవారం (అక్టోబర్ 31) హైదరాబాద్‌లో అట్టహాసంగా జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య అల్లు శిరీష్–నయనిక ఉంగరాలు మార్చుకున్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను శిరీష్ స్వయంగా తన సోషల్ మీడియాలో పంచుకున్నారు. అయితే ఈ వేడుకలో మెగా ఫ్యామిలీ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి డెనిమ్ జాకెట్, జీన్స్‌తో సూపర్ లుక్‌లో ఉండగా.. రామ్ చరణ్–ఉపాసన, వరుణ్ తేజ్–లావణ్య త్రిపాఠి దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలను మీరు కూడా చూసేయండి.

# దేవరతో లాభాలు.. ’ఓజీ’ ఎందుకు కొనలేదంటే..: నిర్మాత




టాలీవుడ్ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... దేవర సినిమా భారీగా లాభాలు అందించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రష్మిక మందన్న నటిస్తున్న కొత్త సినిమా గర్ల్‌ఫ్రెండ్‌కు ఆయన నిర్మాతగా ఉన్న విషయం తెలిసిందే. గతంలో బేబీ సినిమాకు సహ నిర్మాతగా కూడా ఉన్నారు. ఇప్పటి వరకు సుమారు 100కు పైగా సినిమాలను ధీరజ్ డిస్ట్రిబ్యూట్ చేశారు. తాను ఎక్కువగా క్రిష్ణా, గుంటూరు, సీడెడ్‌లలో చాలా సినిమాలను డిస్ట్రిబ్యూటర్‌గా కొనసాగారు. ప్రముఖ నిర్మాత నాగవంశీతో తనకు ఎక్కువ అనుబంధం ఉన్నట్లు ధీరజ్ పేర్కొన్నారు. వంశీతో ఉన్న పరిచయం వల్ల దేవర సినిమాను క్రిష్ణా, అనంతపురం జిల్లాలలో డిస్టిబ్యూటర్‌గా విడుదల చేశానన్నారు. అయితే, తాను అనుకున్న లాభం కంటే ఎక్కువగానే వచ్చినట్లు ఆయన ఇలా తెలిపారు. ‘దేవర సినిమా చాలామందికి డబ్బులు మిగిల్చింది. అయితే, ఒకరిద్దరు నష్టపోయి ఉండొచ్చు కూడా.. వారికి ఏదోరూపంలో వంశీ న్యాయం చేస్తారు. నాగవంశీ సినిమాలు తీసుకున్నవారు ఎవరూ నష్టపోరు. ఒకవేళ ఎవరైనా నష్టపోతే వారిని తప్పకుండా ఆదుకుంటారు. ఇండస్ట్రీలో ఈ విధంగా డిస్ట్రిబ్యూటర్స్‌ను ఆదుకునే ఏకైక నిర్మాత నాగవంశీ మాత్రమే.. కానీ, వార్2 సినిమాతో మాతో పాటు ఆయన కూడా భారీగా నష్టపోయారు. వార్2 మూవీ బాలీవుడ్ వాళ్లది కాబట్టి నష్టపోయిన వారికి ఆయన కూడా ఏం చేయలేకపోయారు. అయినప్పటికీ ఏదో రూపంలో న్యాయం చేస్తారు.’ అని ధీరజ్ అన్నారు. ఏపీలో ఓజీ సినిమా డిస్ట్రిబ్యూట్ చేయాలని తాను అనుకున్నట్లు ధీరజ్ ఇలా చెప్పారు. క్రిష్ణా జిల్లాలో ఓజీ డిస్ట్రిబ్యూట్ కోసం ఏకంగా రూ. 12 కోట్లు అడిగడంతో రిస్క్ చేయడం ఎందుకని వదిలేసినట్లు ఇలా తెలిపారు. ‘ఓజీ సినిమాకు మంచి మార్కెట్ ఉంది. కానీ, అంతకు మించి ఎక్కువ డీల్స్ జరిగాయి. ఓజీ మేకర్స్ చెప్పిన మొత్తానికి కొంటే నష్టం తప్పదని వదిలేశాను. మొదటిరోజు భారీ కలెక్షన్స్ వచ్చినప్పటికీ లాంగ్ రన్‌లో రూ. 5 కోట్లకు పైగా కలెక్షన్స్ రావచ్చని ఒక అంచనా ఉంది. కానీ, ఓజీ కోసం రూ. 12 కోట్లు అడగడంతో వద్దని వదిలేశాను. అని ధీరజ్ చెప్పారు. అయితే, బాక్సాఫీస్ లెక్కల ప్రకారం క్రిష్ణా జిల్లాలో ఓజీ రూ. 8 కోట్లు రాబట్టిందని సమాచారం.



# రవితేజ మాస్ జాతరలో ఆ ఇద్దరు కమెడియన్లు మిస్..

## రన్‌టైం ఎంత ట్రిమ్ చేశారంటే..?

టాలీవుడ్ యాక్టర్ రవితేజ నటించిన మాస్ జాతర థియేటర్లలో సందడి చేస్తున్న విషయం తెలిసిందే. సామజవరగమన ఫేం రైటర్ భాను బొగవరపు డైరెక్ట్ చేసిన ఈ మూవీలో రవితేజ రైల్వే పోలీసాఫీసర్‌గా నటించాడు. అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. మొదట ఈ చిత్రంలో కమెడియన్స్ సత్య, గెటప్ శ్రీను నటిస్తున్నట్టు ఇప్పటికే ప్రమోషనల్ పోస్టర్ల ద్వారా తెలియజేశారు. అయితే ఫైనల్ కట్ వచ్చే సరికి మాత్రం వారి సన్నివేశాలు మిస్సయ్యాయి. ముందుగా మేకర్స్ 160 నిమిషాల రన్‌టైం ప్లాన్ చేశారట. అయితే ఆ తర్వాత ఈ నిడివిని 144 నిమిషాలకు ట్రిమ్ చేశారు. రవితేజ ఎంటర్‌టైనింగ్ స్టైల్ ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే సత్యలాంటి పర్‌ఫెక్ట్ కామిక్ స్టైల్ ఉన్న కమెడియన్ సన్నివేశాలుంటే సినిమాకు మరింత ప్లస్ అయ్యేదనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంతకీ మేకర్స్ ఫైనల్ కట్‌లో సత్య, గెటప్ శీను సీన్లు ఎందుకు ట్రిమ్ చేశారనేది సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కించారు. ఈ చిత్రానికి బలగం ఫేమ్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com